నేటి కందం- నేటికి అందం

తెలుగు ప్రపంచ మహాసభ
లలవోకగ నాల్గవపరి యద్భుత గతిలో
విలువలతో జరిగి-తెలుగు
నలదము నలదెను తిరుపతి నగరమ్మునకున్ !!

(27-12-2012 నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం)

-రాధశ్రీ

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

మూసీ ప్రక్షాళన
మొత్తానికి రియల్
అవుతుందో కాదో కాని
అడ్డంకుల ట్రయల్
విపక్షాల విమర్శల్లో
వింత రాజకీయాలు
సర్కారు సంకల్పం
చిత్తానికి గాయాలు

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శుక్రవారం 27-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:31 సంచిక:108 పేజీలు:6 వెల: రూ.1/-

ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలు ఇక చరిత్రే ..

-టాలీవుడ్ ప్రతినిధులకు తేల్చి చెప్పిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెంబర్ 26: ఇక టికెట్ల ధరల పెంపు , బెన్ ఫిట్ షోలు చరిత్ర అని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని అసెంబ్లీలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని.. మీరు కూడా దానికి ఫిక్స్ అయిపోవాలని.. ఇక నుంచి ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని ఖరాఖండిగా తేల్చి చెప్పారు

వివిధ చిత్ర పరిశ్రమ సమస్యలపై చర్చించేందుకు టాలీవుడ్ ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి రేవంత్ తో నేడు భేటి అయ్యారు.. ..

ఈ సమావేశంలో సినీ పరిశ్రమ నుంచి దిల్ రాజు , అల్లు అరవింద్, మురళీమోహన్, నాగార్జున, త్రివిక్రమ్, హరీష్ శంకర్, కొరటాలశివ, వశిష్ఠ, సాయిరాజేష్, సి.కల్యాణ్, వెంకటేశ్ , నితిన్ , కిరణ్ అబ్బవరం, సిద్దూ జొన్నలగడ్డ వంశీపైడిపల్లి, అనిల్ రావిపూడి, బోయపాటి శీను, వీరశంకర్ , హరీశ్ శంకర్ , ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వశిష్ఠ సురేష్ బాబు, సుధాకర్ రెడ్డి, గోపీ ఆచంట, శ్యాంప్రసాద్ రెడ్డి, బీవీఎస్ ప్రసాద్ , కె.ఎల్ నారాయణ, మైత్రీ రవి, నవీన్ తదితరులు హాజరయ్యారు.. మొత్తం సీని పరిశ్రమ నుంచి 36 మంది సభ్యులు పాల్గొనగా వారిలో. 12 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. ఇక ప్రభుత్వం తరుపున రేవంత్ తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కసినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కాగా, మెగాస్టార్ చిరంజీవి విదేశాలలో ఉండటంతో ఈ బేటికి హాజరుకాలేకపోయినట్లు సమాచారం.

ఇవి మా ప్రతిపాదనలు..

ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వివిధ ప్రతిపాదనలు సినీ పరిశ్రమ ప్రతినిధుల ముందు రేవంత్ ఉంచారు. యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్‌కు సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో సినిమా హీరో. హీరోయిన్ లు పాల్గొనాలని ప్రతిపాధించారు..ఇక కొత్తగా విధించే టికెట్ల ధరలపై విధించే సెస్‌ను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కి వినియోగిస్తామని పేర్కొన్నారు.. అలాగే ఇకపై సీనీ ర్యాలీలు నిషేధిస్తామని పేర్కొంది.. కులగణన సర్వేపై ప్రచారానికి ముందుకు రావాలని కోరింది ప్రభుత్వం టిక్కెట్ ధరలు, బెన్ ఫిట్ షోలు, అదనపు షోలపై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేమని అంటూ ప్రస్తుతానికి టికెట్ ధరలు, బెన్ ఫిట షోల విషయంలో అసెంబ్లీలో తాను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానని రేవంత్ చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని కూడా స్పష్టం చేశారు . ఇక నుంచి సినిమా హీరోలు, హీరోయిన్స్ తోపాటు.. సినీ ఇండస్ట్రీలోని వారు తమ భద్రత విషయంలో తీసుకుని బౌన్సర్లపైనా సీరియస్ గా ఉంటామని.. అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే అని తేల్చేశారు సీఎం రేవంత్.

సినీ పెద్దలకు సినిమా చూపెట్టిన రేవంత్

ఎప్పుడు లేని విధంగా పుష్ప 2కి టికెట్ ధరలు పెంపు, అదనపు షోలకు అనుమతి ఇచ్చామని, అయితే సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ చనిపోతే చిత్ర పరిశ్రమ సైలెంగ్ ఉండటంతో తాను సీరియస్ యాక్షన్ తీసుకోవలసి వచ్చిందన్నారు.. ఈ సమయంలో సంధ్య థియేటర్ సంఘటన వీడియోను సినీ ప్రతినిధులకు చూపించారు రేవంత్ .ఇదే సమయంలో సినీ ఇండస్ట్రీ పెద్దలకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో.. తెలంగాణ రైజింగ్ లో సినీ ఇండస్ట్రీకి సోషల్ రెస్పాన్సిబులిటీ ఉండాలని.. డ్రగ్స్ కు వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయాలని సూచించారు. మహిళా భద్రత క్యాంపెయిన్ విషయంలో చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక తెలంగాణ రాష్ట్రంలోని టెంపుల్ టూరిజం, ఏకో టూరిజంలను ప్రమోట్ చేయాలని.. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం కావాలని సూచించారు సీఎం .తెలుగు సినిమా ఇండస్ట్రీకి ప్రభుత్వం నుంచి భరోసా ఉంటుందని.. అన్ని సమస్యలను పరిష్కరిస్తామని.. ఎవరికీ ఎలాంటి ఆందోళనలు వద్దని స్పష్టం చేశారు. ఇదే సమయంలోనే ప్రభుత్వం తరుపున సామాజిక కోణంలో సహకరించాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి.

అలాగే ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా తెలంగాణలో మరింత విస్తరించాలని కోరుకుంటున్నామన్నారు రేవంత్.. అందుకు అవసరమైన సహకారం తమ నుంచి ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని వేస్తామని చెప్పారు. ఇక చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు దిల్ రాజు ను ఎఫ్ డి సి ఛైర్మన్ గా నియమించామన్నారు.

ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మన్మోహన్‌సింగ్ అస్తమయం

ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం సాకారం
రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం
వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ సింగ్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేసి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి ఒడ్డుకు తెచ్చిన ఘనత మన్మోహన్‌దే. సరళతర ఆర్థిక విధానాల రూపకర్తగా, దేశ ఆర్థికవ్యవస్థకు కొత్తదిశను చూపిన మార్గదర్శిగా ఆయన నిలిచారు.

1932 సెప్టెంబర్ 26న ప్రస్తుత పాకిస్థాన్‌లోని గాహ్ ప్రాంతంలో జన్మించారు. 1947లో దేశ విభజన జరిగినప్పుడు మన్మోహన్ సింగ్ కుటుంబం భారత్‌కు వచ్చి మొదట హల్వానీలో, ఆ తర్వాత అమృత్‌సర్‌లో స్థిరపడింది. మన్మోహన్ చిన్న వయసులోనే ఆయన తల్లి మృతి చెందడంతో నానమ్మ దగ్గర పెరిగారు. పంజాబ్ వర్సిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో 1952లో డిగ్రీ, 1954లో పీజీ పూర్తి చేశారు. 1957లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశారు. 1962లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ అందుకున్నారు. తర్వాత భారత్‌కు తిరిగొచ్చి తను చదివిన పంజాబ్ యూనివర్సిటీలోనే ఎకనమిక్స్ సీనియర్ లెక్చరర్‌గా, రీడర్‌గా, ప్రొఫెసర్‌గా పని చేశారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లోనూ ఆయన కొంతకాలం ప్రొఫెసర్‌గా పాఠాలు బోధించారు. ఇదే సమయంలో ఆయన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖకు సలహాదారుగా వ్యవహరించారు. 1972 నుంచి 1976 వరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక సలహాదారుగా పని చేశారు. 1982 నుంచి 1985 వరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1985 నుంచి 1987 వరకు ప్రణాళిక సంఘానికి డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరించారు. దేశం గర్వించదగ్గ ఆర్థికవేత్తగా ఆయన ఎదిగారు.

విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా మన్మోహన్ తనదైన ముద్ర వేశారు. ఆర్థిక రంగంలో ఆయన అనుభవం, జ్ఞానంతో ఎన్నో గొప్ప అవకాశాలు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. 1991లో దేశం కఠినమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు.. మన్మోహన్ సింగ్‌కు అనూహ్యంగా తన క్యాబినెట్‌లో చోటు కల్పించి ఆర్థికమంత్రిని చేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గాడిన పెట్టే కీలక బాధ్యతను అప్పగించారు. ఈ సమయంలోనే దేశంలో ఆర్థిక సంస్కరణలకు, సరళతర విధానాలకు మన్మోహన్ సింగ్ శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపించారు. ఆర్థిక సంక్షోభం నుంచి భారత్‌ను గట్టెక్కించడమే కాకుండా, ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా దేశాన్ని నిలిపారు.

ప్రధానిగా అనూహ్య అవకాశం

1991లో మొదటిసారి అస్సాం నుంచి రాజ్యసభకు ఎన్నికైన మన్మోహన్ సింగ్ 2019 వరకు కొనసాగారు. 2019లో రాజస్థాన్‌కు మారి మరోసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1998 నుంచి 2004 వరకు వాజ్‌పేయీ ప్రభుత్వం ఉన్నప్పుడు రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మన్మోహన్ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు ప్రధాని పదవికి అనేక మంది పేర్లు వినిపించినా అనూహ్యంగా ఈ అవకాశం మన్మోహన్ సింగ్‌కు దక్కింది. 2004 మే 22న మొదటసారి ఆయన ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేండ్ల తన పాలనకు ప్రజామోదాన్ని పొంది 2009లో మరోసారి ప్రధాని అయ్యారు. పదేండ్ల పాటు ప్రధానిగా కొనసాగి, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, నరేంద్ర మోదీ తర్వాత ఎక్కువ కాలం దేశానికి ప్రధానిగా పని చేసిన నాలుగో వ్యక్తిగా రికార్డు సృష్టించారు.

మౌనంగానే దేశంపై తనదైన ముద్ర

ప్రధానిగా పని చేసినప్పుడు ఆయనను మౌనమునిగా ప్రతిపక్షాలు విమర్శించేవి. అయితే, ఆయన మౌనంగా ఉంటూనే దేశాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ప్రధానిగా మొదటి పర్యాయంలో ఆయన దేశ చరిత్రలోనే కీలకమైన ఎన్నో నిర్ణయాలను తీసుకున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని తెలుసుకునే హక్కు సామాన్యులకు ఉండాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారు. గ్రామీణ ప్రజలకు వ్యవసాయేతర ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చారిత్రక ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పౌరుడికి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండాలని ఆధార్ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యం కోసం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ చేపట్టారు. 2008లో వామపక్షాలు వ్యతిరేకించినా, ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నా అమెరికాలో పౌర అణు ఒప్పందాన్ని చేసుకున్నారు. మన్మోహన్ ప్రభుత్వంలో దేశంలో జరిగిన మార్పులను గుర్తించిన ప్రజలు 2009లో మరోసారి యూపీఏ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. 2009 మే 22న మన్మోహన్ సింగ్ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

'విద్య, పరిపాలనను సులభంగా నడిపించిన అరుదైన రాజకీయ నేతల్లో మాజీ ప్రధాని మన్మోహన్ ఒకరు. భారత ఆర్థిక వ్యవస్థ సంస్కరణలో ఆయన సేవలు కీలకమైనవి. దేశానికి ఆయన చేసిన సేవలు, నిష్కళంకమైన రాజకీయ జీవితం, ఆయన వినయం చిరస్మరణీయం. ఆయన మరణం మనందరికీ తీరని లోటు' అని రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు.

ఆర్థిక వ్యవస్థపై బలమైన ముద్ర: ప్రధానమంత్రి

'విశిష్టమైన నాయకుల్లో ఒకరిని కోల్పోవడంతో భారత్ దుఃఖంలో మునిగిపోయింది. వినమ్రమైన మూలాల నుంచి ఆయన గౌరవనీయమైన ఆర్థికవేత్తగా ఎదిగారు. ప్రధానిగా, ఆర్థిక మంత్రి సహా అనేక ప్రభుత్వ హోదాల్లో పనిచేసి దేశ ఆర్థిక వ్యవస్థపై ఆయన బలమైన ముద్ర వేశారు' అని ప్రధాని మోదీ అన్నారు.అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితతో పాటు, బీఆర్ఎస్ మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంతాపం తెలిపారు. మన్మోహన్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కూడా సంతాపం తెలిపారు.

తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ వర్షాలు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమైంది. రాష్ట్రంలోని పలు చోట్ల చల్లని గాలులు వీస్తూ, వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే ఐదు రోజుల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఈ ఐదు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ నుంచి 4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.ఇక నిన్న మొన్న కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి ధాన్యంతో పాటు ఇతర పంటలు తడిసిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో కూడా నిన్న ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిశాయి. చల్లని గాలులు వీస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పశ్చిమ మధ్య ? నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా రానున్న 24 గంటల్లో ఇది క్రమంగా బలహీన పడుతోందని ఏపీ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ ప్రభావం కారణంగా రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తాలోని పలు చోట్లు వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. అలాగే దక్షిణ కోస్తాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్లు భారీ వర్షాలు కురిస్తాయని తెలిపింది. ఈ సమయంలో సముద్రం తీరం వెంబడి గాలుల తీవ్రత అధికంగా ఉంటుందని సూచించింది. చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దని మత్స్యకారులను ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఇక విశాఖపట్నం, కాకినాడ , నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల్లో మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని స్పష్టం చేసింది.

రష్యా మిస్సైల్ ఢీకొట్టడం వల్లే .. కూలిన అజర్‌బైజాన్ విమానం !

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం.. కజకస్తాన్‌లో కూలిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో 38 మంది మరణించారు. అయితే ఆ విమానాన్ని రష్యన్ మిస్సైల్ ఢీకొని ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఆ ఘటన జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్.. ఆ విమానాన్ని ఢీకొట్టడం వల్లే అది కూలినట్లు మిలిటరీ నిపుణులు భావిస్తున్నారు.

విమానంలోని ఫ్యూసీలేజ్ ఏరియాలో పడిన రంధ్రాల ఆధారంగా ఆ అంచనా చేస్తున్నారు. విమాన తోక భాగంలో ఉన్న గుర్తులు కూడా ఆ అనుమానాలకు తావిస్తోంది. మిస్సైల్స్ నుంచి వెలువడే పదునైన వస్తువులతో డ్యామేజ్ అయిన రీతిలో తోక భాగం దెబ్బతిన్నట్లు అచనా వేస్తున్నారు. ఉక్రెయిన్ డ్రోన్లు ఎక్కువ సంచరిస్తున్న ప్రాంతంలో అజర్‌బైజాన్ విమానం దాడికి గురైందని అంటున్నారు.

విమాన శిథిలాలను గమనిస్తే, అది యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్ సిస్టమ్ ప్రభావం వల్ల జరిగే నష్టానికి సమానంగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రమాదవశాత్తు మిస్సైల్ ఆ విమానాన్ని తాకి ఉంటుందని ఓ రష్యా మిలిటరీ బ్లాగర్ అభిప్రాయపడ్డాడు. విమానం పేలడానికి ముందు దాని తోక భాగంలో ఉన్న ప్రయాణికులకు భారీ శబ్దం వినిబడినట్లు చెబుతున్నారు. విమానంలోని ఆక్సిజన్ ట్యాంకు పేలి ఉంటుందని కొన్ని మీడియా సంస్థలు అంచనా వేశాయి.

పక్షి ఢీకొనడం వల్ల విమానం కూలి ఉంటుందని తొలుత ప్రకటించిన అజర్‌బైజాన్ విమానయాన సంస్థ ఆ తర్వాత తన ప్రకటనను వెనక్కి తీసుకున్నది. మిస్సైల్ తాకినట్లు వస్తున్న వార్తలను రష్యా ఖండించింది.

సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం

- డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు
-ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో. పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది మొట్టమొదటి సారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలుగ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నాం. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మందికి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండాపారా క్రీడా రంగాలలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కపోటీలో మరో ప్రత్యేకత ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు. క్రీడా సంఘాల సమన్వయం సీఎం కప్ 20 24 పోటీలు సాఫీగా విజయవంతంగా నిర్వహించడంలో రాష్ట్రంలో ఉన్న వివిధ క్రీడా సంఘాల క్రియాశీలక పాత్ర వైన్నే విధంగా అన్ని సంఘాలతో సమావేశం జరిపి వారి సమన్వయంతో ఈ పోటీలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నారు సీఎం కప్ 20 24 పోటీలో ఎటువంటి ఆటంకాలు రాకుండా నిజమైన క్రీడాకారులకు న్యాయం జరిగే విధంగా పలు సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర అపిలేట్ కమిటీ ఫిర్యాదుల పరిష్కార కమిటీ, స్టేట్ గేమ్స్ టెక్నికల్ కండక్ట్ కమిటీ సేఫ్ గార్డింగ్ కమిటీ, స్టేట్ ఆర్బిట్రేషన్ కమిటీ లను ఏర్పాటు చేసి ఈ పోటీల నిర్వహణ విజయవంత చేయడానికి కృషి జరుగుతుంది.

గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 26: టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలు ప్రకటించొద్దని కోర్టుకు అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తూ పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు.. ఫలితాలు నిలిపివే యాలంటూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది.

పేదల ఇంటికే ఇందిరమ్మ! అర్హులందరికీ కచ్చితంగా ఇల్లు

-ఇందిరమ్మ రాలేదని బాధపడొద్దు
-లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం
-సొంత స్థలం ఉన్నవారికి ఫస్ట్? ప్రయారిటీ
-ఇసుక, స్టీలు తక్కువ ధరకు ఇచ్చేలా చర్యలు
-సర్వే ప్రక్రియను వేగం చేస్తున్నాం
-33 జిల్లాలకు ప్రత్యేక ప్రాజెక్టు డైరెక్టర్ల ఏర్పాటు
-సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం
-దిగులుపడొద్దని భరోసా ఇచ్చిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, డిసెంబర్ 26:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతోంది. ఇందులో భాగంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రత్యేక యాప్‌లో వివరాలు పొందుపరుస్తున్నారు. అయితే.. పేదల ఇంటికి ఇందిరమ్మ వస్తుందని, ఎవరూ దిగులుపడొద్దని రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఇక.. సొంత స్థలం ఉన్నవారికి ఫస్ట్ ప్రయారిటీ ఉంటుందని తెలిపారు. కాగా, సొంత స్థలం ఉన్నవారిలో ఎక్కువగా పెంకుటిళ్లలో ఉంటున్న దరఖాస్తుదారులే ఉండడం విశేషం..

9.19 లక్షల మందికి సొంత స్థలాలు..

ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులొచ్చాయి. దరఖాస్తుదారుల ఇంటికి సర్వేయర్లు వెళ్లి పరిశీలన చేస్తున్నారు. ఇట్లా ఇప్పటిదాకా రాష్ట్రంలో 31.58 లక్షల మంది దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే చేశారు. ఇందులో సుమారు 9.19 లక్షల మందికి సొంత స్థలాలున్నట్లు గుర్తించారు. అయితే.. వారిలో దాదాపు 2.35 లక్షల మంది పెంకుటిళ్లలో ఉంటున్నట్టు వెల్లడయ్యింది. ఇక.. 2.17 లక్షల మంది సిమెంట్ రేకుల ఇళ్లలో.. 1.86 లక్షల మంది జీఐ రేకుల ఇళ్లలో ఉంటున్నారు. శ్లాబ్ గృహాల్లో 1.22 లక్షల మంది ఉంటున్నారు. 69,182 మంది మట్టి మిద్దెల్లో, ప్లాస్టిక్ కవర్లు, టార్పాలిన్లతో కప్పిన ఇళ్లలో 41,971 మంది ఉంటున్నారు. ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లో 34,576 మంది ఉంటుండగా 12,765 మంది పెంకులు పగిలిపోవడంతో టార్పాలిన్ కవర్లు కప్పిన ఇళ్లలో ఉంటున్నట్లు వెల్లడైంది.

గుడిసెల్లో ఉన్నవారికే తొలి ప్రాధాన్యం..

తొలి దశలో సొంత స్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సర్వేలో గుర్తించిన పెంకుటిళ్లు, గుడిసెళ్లు, మట్టిమిద్దెలో ఉంటున్న దరఖాస్తుదారులకు.. అందులోనూ దివ్యాంగులు, వితంతువులను ప్రాధాన్యక్రమంలో గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు.

మహబూబాబాద్ జిల్లాలో 59 శాతం పూర్తి..

రాష్ట్రంలో మొదటి విడతలో భాగంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనుండడంతో పట్టణాల్లో, గ్రామాల్లో అందరి చూపు యాప్ సర్వేపైనే ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సంక్రాంతిలోపు 100 శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్వేయర్లు ఉన్నారు. కానీ, కొన్ని జిల్లాల్లో వేగంగా మరికొన్ని జిల్లాల్లో నత్తనడకగా సర్వే సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగ

అప్రమత్తతే అంటువ్యాధుల కట్టడికి ఏకైక మార్గం !

(27 డిసెంబర్ : "అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం" సందర్భంగా)

కోవిడ్-19 మహా విపత్తు ప్రపంచ మానవాళికి కఠినమైన గుణపాఠం నేర్పింది. చైనాలో బయట పడిన కరోనా వైరస్ గంటల్లో ప్రపంచాన్ని కమ్మేసింది. అంటువ్యాధులకు దేశ సరిహద్దులు తెలియవు, వయోపరిమితులను సహితం లెక్క చేయవు. పిల్లలను, మహిళలను సహితం వదిలి పెట్టడం లేదు. ఎనిమిది బిలియన్లకు పైగా ప్రపంచ జనాభా ఇంట్లో కూర్చొని జగజగ వణికి పోయింది. కరోనా వైరస్ అంటువ్యాధి లక్షల ప్రాణాలను బలి తీసుకుంది. కరోనా విపత్తు నేర్పిన పాఠాన్ని విశ్లేషించిన ఐరాస 27 డిసెంబర్ 2000 రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంటువ్యాధుల కట్టడి, ఆరోగ్య సంరక్షణ పద్ధతులు, వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 27 డిసెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఎపిడెమిక్ ప్రిపేర్డ్‌నెస్"ను పాటించారని నిర్ణయించింది. గతంలో కలరా, ఎబోలా, మీనింజైటిస్, మలేరియా, హెచ్ఐవి-ఎయిడ్స్, పోలియో, క్షయ లాంటి వ్యాధులు ప్రపంచ జనాభాను తీవ్రంగా వణికించాయి. అంటువ్యాధులు, మహమ్మారి మహా విపత్తులు నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి, రానున్న రోజుల్లో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని వింటున్నాం.

వ్యక్తి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సమైక్య సహకారంతోనే అంటువ్యాధుల కట్టడి:

అంటువ్యాధులు ఎగిసి పడినపుడు వాటి కట్టడి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, సత్వర వైద్య చికిత్సలు లాంటి అంశాలను అవగాహన పరచడానికి అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం నిర్వహించడం 2000 తర్వాత ఆనవాయితీగా మారింది. ముసురుకుంటున్న అంటువ్యాధులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ సంస్థలు, ప్రజారోగ్య వ్యవస్థలు, పౌర సమాజం, ప్రతి వ్యక్తి సంసిద్ధంగా, సంఘీభావంతో ఉంటూ సమైక్యంగా పోరాడవలసి ఉందని తెలుసుకోవాలి. అంటువ్యాధులు ప్రబలడంతో దేశాల సామాజిక, ఆర్థిక అభివృద్ధులు దీర్ఘకాలికంగా చితికి పోవడం జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి నుంచి కుటుంబం వరకు అందరూ అంటువ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలి. అంటువ్యాధుల జననం, విస్తరించడం, తీవ్ర ప్రభావాలను చూపడం బహు ముఖీన కోణంలో అర్థం చేసుకోవాలి. పర్యావరణ విధ్వంసం, జీవవైవిధ్యతకు విఘాతం కలిగించడం, వన్య సాదు జంతువుల సంరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యం లాంటివి ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటున్నాయి.

విస్తరిస్తున్న జునోటిక్ వ్యాధులు:

మానవులకు సంబంధించిన అంటువ్యాధుల్లో 60 - 75 శాతం వరకు జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులు) వ్యాధులుగా గుర్తించారు. అంటువ్యాధుల వ్యాప్తి మనిషి, పర్యావరణం, జంతువుల మధ్య సంబంధాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త సహకారం కేంద్రంగా "వన్ హెల్త్ అప్రోచ్" ద్వారా దేశ సరిహద్దులను దాటి సమైక్యంగా వ్యాధికారక సుక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించాల్సి ఉన్నది. మానవాళి శ్రేయస్సే లక్ష్యంగా సురక్షిత నీరు, శక్తి వనరులు, ఆహారం, వాతావరణ మార్పులు లాంటి అంశాల్లో బహుముఖీన స్థాయిలో సానుకూల చర్యలు తీసుకోవాలి. పర్యావరణ వ్యవస్థలను విధ్వంసం చేయడం, అక్రమ వన్యప్రాణుల వ్యాపారాలు, సాదు జంతువుల పెంపకాల్లో అవలక్షణాలు, మానవాళి అనాలోచిత జీవన విధానాలు లాంటివి అంటువ్యాధులు రెచ్చిపోవడానికి కారణం అవుతున్నాయి.

వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య నష్టాలను కట్టడి చేయడానికి సుస్థిర వ్యవసాయ పద్ధతులు, వన్యప్రాణులతో సంబంధాలు, సాదు జంతువుల సంరక్షణలు, నేల ఎడారీకరణ సమస్యలు, వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల్లో ప్రతిబంధకాలు, ఆహార ఉత్పత్తుల వినియోగ అవలక్షణాలు, వ్యాధికారక పరాన్నజీవులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన ముందడుగు వేస్తేనే అంటువ్యాధులపై యుద్ధంలో మనిషి విజేత కాగలడని తెలుసుకొని బుద్ధితో బతుకులు కొనసాగిద్దాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నీతి ఆయోగ్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలతో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:2025 -26 కేంద్ర బడ్జెట్‌కు సన్నాహకంగా ప్రముఖ ఆర్థికవేత్తలు, మేధావులతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నీతి ఆయోగ్‌లో మంగళవారం చర్చించారు.

'అంతర్జాతీయ అనిశ్చితుల వేళ భారత వృద్ధి వేగాన్ని కొనసాగించడం' అన్న అంశం నేపథ్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.

విలువైన అభిప్రాయాలను వెల్లడించిన వారికి ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలిపారు. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే దిశగా మన ఆలోచనా విధానాన్ని మార్చుకోగలిగితే వికసిత భారత్ ను సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

అంతర్జాతీయ అనిశ్చితులు - భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా ఉత్పన్నమవుతున్న సవాళ్లను ఎదుర్కోవడం, ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని ఉపాధిని మెరుగుపరిచే వ్యూహాలను రూపొందించడం, అన్ని రంగాల్లో స్థిరమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించడం, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్య, శిక్షణ వ్యూహాలను రూపొందించడం, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, సుస్థిరమైన గ్రామీణ ఉపాధి అవకాశాలను కల్పించడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం తోపాటు ప్రభుత్వ నిధులను సమీకరించడం ద్వారా ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడం, ఉద్యోగాల సృష్టి, ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం, ఎగుమతులను పెంచడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం వంటి ముఖ్యమైన అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ సమావేశంలో డాక్టర్ సుర్జీత్ భల్లా, డాక్టర్ అశోక్ గులాటి, డాక్టర్ సుదీప్తో ముండ్లే, శ్రీ ధర్మకీర్తి జోషి, శ్రీ జనమేజయ సిన్హా, శ్రీ మదన్ సబ్నవీస్, ప్రొఫెసర్ అమితా బాత్రా, శ్రీ రిధమ్ దేశాయ్, ప్రొఫెసర్ చేతన్ ఘాటే, ప్రొఫెసర్ భరత్ రామస్వామి, డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్, శ్రీ సిద్ధార్థ సన్యాల్, డా. లవీశ్ భండారి, శ్రీమతి రజనీ సిన్హా, ప్రొఫెసర్ కేశబ్ దాస్, డాక్టర్ ప్రీతమ్ బెనర్జీ, శ్రీ రాహుల్ బజోరియా, శ్రీ నిఖిల్ గుప్త, ప్రొఫెసర్ శాశ్వత్ అలోక్ సహా పలువురు ప్రముఖ ఆర్థికవేత్తలు, విశ్లేషకులు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్టులుండవు.. కర్నూలు రేంజ్ డీఐజీ

-సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఏ బ్యాంకు వారు ఓటీపీలు అడగరు

అమరావతి, డిసెంబర్ 26 : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అందుకు ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు రేంజ్ లోని కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య నాలుగు జిల్లాల ప్రజలకు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ తెలిపారు. గురువారం నంద్యాల ఎస్పీ కార్యాలయానికి సందేశాన్ని పంపించారు. ఆ సందేశంలోని సారాంశం ప్రకారం? డిజిటల్ అరెస్టులు అనేటివి ఉండవన్నారు. ఏ బ్యాంకు వారు కూడా ఓటీపీలు అడగరన్నారు. తెలియని వ్యక్తులు ఎవరు అడిగినా కూడా చెప్పకూడదన్నారు.

ఎవ్వరికి షేర్ చేయకూడదన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదన్నారు. డిజిటల్ అరెస్ట్ లు అనేవి ఏమి లేవన్నారు. అవన్నీ సైబర్ నేరగాళ్ళు చేసే మోసాలన్నారు. అన్ లైన్ లో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరగాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదన్నారు. నకిలీ లోన్ యాప్స్ లో రుణాలు తీసుకోకూడదన్నారు. సులభంగా లోన్ పొందవచ్చని సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపుతారు, ఫోన్లు చేస్తారన్నారు.

బ్యాక్ గ్రౌండ్ వెరిఫికేషన్ లేకుండా, ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండానే లోన్ ఇస్తామంటే అనుమానించాలన్నారు. మీకు తక్కువ మొత్తం లోన్ ఇచ్చి, భారీ మొత్తం తిరిగి చెల్లించమంటారు. లేకపోతే, మీ గాలరీలోని ఫోటోలు అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, మీ ఫోన్ లోని బంధువులకూ, స్నేహితులకు పంపుతామని బెదిరిస్తారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధిత ప్రజలు వెంటనే డయల్ 1930కి ఫోన్ చేసి సమాచారం అందించాల న్నారు.

పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

తిరుపతి, డిసెంబర్ 26:భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

పీఎం చేతుల మీదుగా నీటిపై తేలియాడే ఓంకారేశ్వర్ సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా ఈ నెల 25న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 12.30 గం.లకు ఖజురహోలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తారు.

జాతీయ దృక్పథ ప్రణాళికలో భాగంగా దేశంలో మొట్టమొదటి నదీ అనుసంధాన కార్యక్రమమైన కెన్ - బెత్వా నదుల జాతీయ అనుసంధాన ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచి, లక్షలాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తారు. వీటితో పాటు నిర్మించే జలవిద్యుత్ కేంద్రాలు 100 మెగావాట్ల కంటే ఎక్కువ హరిత విద్యుత్ ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రాజెక్టు అనేక ఉద్యోగావకాశాలను కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా స్మారక తపాలాబిళ్ల, నాణేలను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. అలాగే 1153 అటల్ సుశాసన్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. ప్రాంతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలు సమర్థవంతమైన పరిపాలన అందించేలా విధులు, బాధ్యతలు నిర్వహించడంలో ఈ భవనాలు కీలకపాత్ర పోషిస్తాయి.

ఇంధన సమృద్ధి సాధించడంతో పాటు హరిత విద్యుత్తును ప్రోత్సహించే విషయంలో తన అంకితభావానికి నిదర్శనంగా మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఉన్న ఓంకారేశ్వర్‌లో నీటిపై తేలియాడే సోలార్ ప్రాజెక్టును ప్రధాని ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు కర్బన ఉద్గారాలను తగ్గించి 2027 నాటికి నన్నా కర్బన ఉద్గారాలను సాధించాలనే ప్రభుత్వ లక్ష్యానికి తోడ్పడుతుంది. అలాగే నీరు ఆవిరి కాకుండా చేసి జల సంరక్షణలోనూ సహాయపడుతుంది.

జగన్ ప్రజాదర్బార్.. వినతులు స్వీకరించిన మాజీ సీఎం

అమరావతి, డిసెంబర్ 26:పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడవ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన వినతులను స్వీకరించి సమస్యల పరిష్కరణకు కృషి చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను, కార్యకర్తలను, ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ కేడ్లు ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు.

ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలు

-బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇటీవల టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలు పెంచడంతో దేశంలోని అనేక వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సిమ్ కు పోర్ట్ చేసుకున్న విషయం తెలిసిందే. దీని కారణంగానే బిఎస్ఎన్ఎల్ తమ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లను తీసుకువస్తుంది. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కంపెనీ భారీ శుభవార్త చెప్పింది. ఈ టెలికాం సంస్థ త్వరలో కొన్ని అద్భుతమైన ఆఫలను తీసుకువస్తుంది. ఇందులో భాగంగా ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలను అందిస్తోంది. ఇటీవల ఎక్స్ వేదికగా బిఎస్ఎన్ఎల్ ఆన్కి బిఎస్ఎన్ఎల్ ప్రచారాన్ని ప్రారంభించింది. దీనిలో చాలామంది వినియోగదారులు వివిధ ప్రశ్నలు అడిగారు. ఈ సమయంలోనే ఒక వినియోగదారుడు బిఎస్ఎన్ఎల్ లో ఓటిటి సేవలను ఎప్పుడు పొందుతాం అని ప్రశ్నించగా.. దీనిపై బిఎస్ఎన్ఎల్ స్పందిస్తూ.. త్వరలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, ఇతర ఓటిటి సేవలు రానున్నాయని తెలిపింది. ప్రస్తుతం దీనిపై కసరత్తు చేస్తున్నామని తెలిపింది. బిఎస్ఎన్ఎల్ ఈ సిమ్ కూడా త్వరలో వస్తుందని కంపెనీ పేర్కొంది. తర్వాత సిమ్ కార్డ్ ని మార్చాల్సిన అవసరం ఉండదు. జియో, ఎయిర్ టెల్, ఐడియా రీఛార్జ్ ప్లాన్ల ధరలు భారీగా పెంచడంతో దేశంలోని సుమారు 55 లక్షలకు పైగా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ లో చేరిన విషయం తెలిసింది. దీని కారణంగా వినియోగదారులను ఆకర్షించేందుకు అనేక సరసమైన ప్లాన్లను బిఎస్ఎన్ఎల్ తీసుకువస్తోంది

వ్యర్థాల నుంచి సంపద వరకు కనీస పరిశుభ్రతా విధానం ద్వారా ప్రజాపాలనలో మార్పులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: "ప్రశంసనీయం! సమర్థవంతమైన నిర్వహణ, క్రియాశీలక చర్యలపై దృష్టి సారించడం ద్వారా ఈ ప్రయత్నం (ప్రత్యేక ప్రచారం 4.0) మంచి ఫలితాలను సాధించింది. సుస్థిర ఫలితాలకు దారి తీసి పరిశుభ్రతను, ఆర్థిక భద్రతను ప్రోత్సహించడం ద్వారా సుస్థిరమైన ఫలితాలు ఎలా సాధ్యమవుతాయో ఇది చూపిస్తుంది.

శుభ్రత, సమర్థమైన వ్యర్థాల నిర్వహణే సువరిపాలనకు మూలాధారాలు: ఈ పద్ధతులు ఆరోగ్యకరంగా జీవించే వాతావరణాన్ని కల్పించడంతో పాటు పాలనా దక్షతను, పౌర కేంద్రక పరిపాలనను సూచిస్తాయి. 2001లో జరిగిన ఐరాస నివాస ప్రపంచ సదస్సులో నగర పరిశుభ్రత, వ్యర్థపదార్థాల నిర్వహణను సువరిపాలనకు కొలమానంగా భావించవచ్చని సూచించారు. దేశంలో చేపట్టిన పారిశుద్ధ్య ప్రచారాలు పరిశుభ్రత గురించి వివరించే స్థాయి నుంచి మార్పులకు శ్రీకారం చుట్టే కార్యక్రమాలుగా రూపాంతరం చెందాయి. ఇవి సమూహాలను పురోగతి దిశగా నడిపించడానికి, ప్రభుత్వ వనరులను సద్వినియోగం చేసుకొనేందుకు శుభ్రత, పరిపాలన ఎలా కలిసి పనిచేస్తాయో వివరిస్తాయి.

లదాఖ్ లోని నుబ్రా లోయ దీనికి స్పష్టమైన ఉదాహరణ. ఒకప్పుడు ఈ ప్రాంతం చెత్తతో నిండి ఉండేది. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ప్రచారం 4.0 ద్వారా వనరులను సమీకరించి, 12 టన్నులకు పైగా చెత్తను తరలించి, ఈ ప్రాంతానికి కాంక్రీటు రోడ్డును నిర్మించారు. తద్వారా ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగవడమే కాకుండా సుస్థిరాభివృద్ధిలో మార్పు తీసుకొచ్చే శక్తి... పారిశుద్ధ్యానికి ఉందన్న విషయాన్ని ఈ ప్రయత్నం తెలియజేస్తుంది.

పారిశుద్ధ్యాన్ని సంస్థాగతం చేయాలనే ప్రభుత్వ నిబద్ధతను తెలియజేసేలా 2021 నుంచి కొనసాగుతున్న వరుస కార్యక్రమాల్లో ఈ ప్రత్యేక ప్రచారం 4.0 ఒక భాగంగా ఉంది. డిసెంబర్ 2023 నుంచి జులై 2024 మధ్య ఈ కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను సాధించింది. ఈ విజయాలు ఆర్థిక వనరుల సద్వినియోగం, వనరుల సమర్థ నిర్వహణతో పారిశుద్ధ్యం మిళితమవడాన్ని సూచిస్తాయి.

గుజరాత్‌లోని కాండ్లా నౌకాశ్రయంలో భారీ కూలింగ్ టవర్‌కు చెందిన వ్యర్థాల కుప్పలను వేలం వేసి అక్కడి నుంచి తరలించారు. ఫలితంగా పెద్ద విస్తీర్ణంలో స్థలం ఖాళీ అయింది. ప్రత్యేక క్యాంపెయిన్ 4.0లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం కార్గో సరఫరా సామర్థ్యాన్ని మెరుగుపరిచి, నౌకాశ్రయ కార్యకలాపాల్లో సౌలభ్యాన్ని పెంచింది. పారిశుద్ధ్యం ఆర్థిక కార్యకలాపాలపై నేరుగా ఎలా ప్రభావం చూపుతుందో ఉదాహరణగా నిలవడంతో పాటు ఆచరణాత్మక పరిష్కారాలను అనుసరించే విషయంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది.

సమగ్ర పారిశుద్ధ్య లక్ష్యాలను సాధించే దిశగా భారత ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాన కార్యక్రమాలు:

-స్వచ్ఛ భారత్ అభియాన్ (ఎస్‌బీఏ): 2014లో ప్రారంభమైన ఈ ఎస్‌బీఏ కార్యక్రమం పారిశుద్ధ్య మౌలిక సదుపాయాలు, ప్రజల్లో శుభ్రతపై అవగాహన పెంచే కార్యక్రమాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల రూపురేఖలను మార్చేసింది. డిసెంబర్ 24, 2024 నాటికి దేశంలో 4,75,210 గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ, 5,14,102 గ్రామాల్లో ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు ఉన్నాయి.

-వ్యర్థాల నుంచి సంపద: ఈ కార్యక్రమం ద్వారా పారేసిన లోహాలను కళాకృతులుగా, వినియోగ వస్తువులుగా తయారుచేస్తున్నారు. ఉదాహరణకు రాంచీలో వ్యర్థాలతో రూపొందించిన జింక శిల్పాలు, చెత్తకు ఎలా విలువను తీసుకొచ్చాయో తెలియజేయడంతో పాటు పునర్వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. డిసెంబర్ 24, 2024 నాటికి 3 లక్షల మందికి పైగా పౌరులు వ్యర్థాల నిర్వహణలో శిక్షణ పొందారు. చెత్తను సంపదగా మార్చేందుకు 800కు పైగా టెక్నాలజీలను రూపొందిస్తే వాటిలో 80 వరకు సాంకేతికతలు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్నాయి.

అదనంగా, పని ప్రదేశాల్లో సైబర్ స్వచ్ఛతా కేంద్ర, పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పాలనా వ్యూహాల్లో పరిశుభ్రతను ఏకీకృతం చేస్తాయి. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ ఇండియా కార్యక్రమంలో సైబర్ స్వచ్ఛతా కేంద్ర భాగంగా ఉంది. ఇది భారత్‌లోని బాట్‌నెట్ ఇన్ఫెక్షన్లను గుర్తించి, వాటిని తొలగించి, వినియోగదారులకు సురక్షితమైన వ్యవస్థలను అందించడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా కాపాడతాయి.

పరిశుభ్రతను పాటించడం, వ్యర్థాలను పారవేయడమనేది పారిశుద్ధ్య విధులకంటే ఎక్కువ, అవి దేశ ప్రాధాన్యతలను ప్రతిబింబించే పాలనా సాధనాలు. సామాజిక సంక్షేమాన్ని, ఆర్థిక వృద్ధిని, పరిపాలనా సామర్థ్యాన్ని ఎలా పెంపొందిస్తుందో స్వచ్ఛ భారత్ అభియాన్, ప్రత్యేక ప్రచారం 4.0 మనకు తెలియజేశాయి. ఈ విధానాలను స్వీకరించడం ద్వారా ప్రభుత్వం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మాత్రమే కాకుండా స్థిరత్వాన్ని, జవాబుదారీతనంగా ఉండే సంస్కృతిని పెంపొందిస్తుంది. ఇది మంచి పాలనకు నిదర్శనం.

అంతరిక్షంలో పెద్ద పరిమాణంలో ఉన్న రిజర్వాయర్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు

న్యూ డిల్లీ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అంతరిక్షంలో పెద్ద పరిమాణంలో ఉన్న రిజర్వాయర్‌ను శాస్త్రవేత్తలు గుర్తించారు. దాని పరిమాణం భూమిపైనున్న మహాసముద్రాలకంటే 140 ట్రిలియన్ రెట్లు పెద్దగా ఉంటుంది. ఇది ఓ సూపర్ మాసివ్ బ్లాక్ హోల్‌కు దగ్గరలో ఉంది. మన సూర్యుడి కంటే దాదాపు 20 బిలియన్లు పెద్దది. కాలిఫోర్నియాలోని పసాదేనాలోని నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ లాబోరేటరీ శాస్త్రవేత్తల బృందం దాన్ని గురించింది. ప్రస్తుతం ఈ రిజర్వాయర్ భూమికి 12 బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నది. విశ్వం ఆవిర్భవించిన కొద్ది కాలానికే ఇక్కడ నీరు ఉన్నట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. క్వాసర్ అనే బ్లాక్‌హోల్ చుట్టూ ఉన్నది. ఇది వేల ట్రిలియన్ సూర్యులకు సమానమైన శక్తిని విడుదల చేస్తుంది. ఇది విశ్వంలో ఇప్పటివరకు గుర్తించిన అతిపెద్ద నీటి రిజర్వాయర్ ఇదే. శాస్త్రవేత్తలు క్వాసార్ చుట్టూ ఉన్న వాతావరణంలో నీటి ఆవిరిని గుర్తించారు. ఆ ఆవిరి వందల కాంతి సంవత్సరాల వరకు విస్తరించి ఉంది. ఒక కాంతి సంవత్సరం ఆరు ట్రిలియన్ మైళ్లకు సమానం.

కజకిస్తాన్‌లో కుప్పకూలిన విమానం 30 మంది మృతి

న్యూ డిల్లీ డిసెంబర్ 25 (: : కజకిస్తాన్‌లో విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో 30 మంది మృతి చెందగా 28 తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్టు కజక్ అధికారులు వెల్లడించారు. 72 మంది ప్రయాణికులతో బాకు నుంచి రష్యాలోని గోజ్నీ వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో ఘటన జరిగినట్టు విమానయాన అధికారులు వెల్లడించారు. విమానానికి పక్షి ఢీకొనడంతో ఎమర్జెన్సీకు ల్యాండ్ కు ఎటిసి అనుమతి కోరినట్టు సమాచారం. సహాయక బృందాలు ఆరుగురిని కాపాడారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

ఫేక్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసే అవకాశం

- ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు

న్యూ డిల్లీ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిని త్వరలో 'ఫేక్ కేసులో' అరెస్ట్ చేసే అవకాశం ఉందని కేజ్రీవాల్ ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజనతో సహా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సంక్షేమ పథకాల గురించి కొంతమంది వ్యక్తులు ఆందోళన చెందు

మతాల మధ్య చిచ్చుపెట్టి విభజించి పాలించాలని చూస్తున్న కొన్ని శక్తులు

- అందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలి.. హరీశ్‌రావు పిలుపు

సిద్దిపేట డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మనందరికీ సమానమైన హక్కుల్ని కల్పించారని హరీశ్‌రావు తెలిపారు. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విభజించి పాలించాలని చూస్తున్నారని.. మనమందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు. పగ, ప్రతీకారాలతో సమాజం దెబ్బతినే ప్రమాదం ఉన్నదని హరీశ్‌రావు అన్నారు. ఇవాళ కులాల మధ్య చిచ్చు రేగుతున్నదని.. మతాల మధ్య కలహాలు పెరుగుతున్నయని.. దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపారు. కులమేదైనా, మతమేదైనా, దేశమేదైనా అందరూ సమానమే అని భగవద్గీత లోనైనా, ఖురాన్ లో అయినా, బైబిల్ లో అయినా అదే చెప్పారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మనందరికీ సమానమైన హక్కుల్ని కల్పించారని తెలిపారు. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విభజించి పాలించాలని చూస్తున్నారని.. మనమందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మనందరి అభివృద్ధిలోనే రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి ఉన్నదని గుర్తుంచుకొని నడవాలన్నారు.

రైల్వే యాప్‌కు సాంకేతిక లోపం సేవలకు తీవ్ర అంతరాయం..

హైదరాబాద్, డిసెంబర్ 26: రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి.

ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734 999కు ఫోన్ చేయాలని, లేదంటే etickets@irctc.co.inకి మెయిల్ చేయాలని సూచించింది.

కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహకానికి గురవుతున్నారు.

న్యూఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో 10,000 ఎం-పీఏసీఎస్‌లు, డెయిరీ, మత్స్య సహకార సంఘాలను జాతికి అంకితం

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:కొత్తగా ఏర్పాటైన 10,000కు పైగా బహుళ ప్రయోజన వ్యవసాయ సహకార సంఘాలను (ఎం-పీఏసీఎస్ లు), డెయిరీ, మత్స్య సహకార సంఘాలను కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా బుధవారం జాతికి అంకితం చేయనున్నారు. న్యూఢిల్లీలోని పూసాలో ఉన్న ఐసీఏఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సహకార సంఘాల జాతీయ సదస్సు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కొత్తగా ఏర్పాటైన సహకార సంఘాలకు నమోదు ధ్రువపత్రాలు, రూపే కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసీసీ), మైక్రో ఏటీఎంలను శ్రీ అమిత్ షా పంపిణీ చేస్తారు. పంచాయితీలలో పరపతి సేవలను సులభంగా అందుబాటులోకి తేవడానికీ, ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆర్థిక సాధనాలను రూపొందించారు. గ్రామీణ ప్రజలు వివిధ పథకాల ద్వారా ప్రయోజనం పొంది, దేశ ఆర్థిక పురోగతిలో పాలుపంచుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, డెయిరీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్ హాజరవుతారు. ఆయనతోపాటు పలువురు సీనియర్ అధికారులు, ప్రముఖులు ఇందులో పాల్గొంటారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో.. ప్రతి పంచాయతీలోనూ సహకార సంఘాల ఏర్పాటుకూ, తద్వారా స్థానిక స్థాయిలో అభివృద్ధికీ ? స్వావలంబనకూ సహకార మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది.

కొత్త ఎం-పీఏసీఎస్ ల ఏర్పాటు గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంస్థల వృద్ధిని ప్రోత్సహిస్తుంది. కొత్తగా నెలకొల్పిన బహుళ ప్రయోజన పీఏసీఎస్ లలో పరపతి సంఘాలు, డెయిరీ సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి.

సహకార సంఘాల ద్వారా స్థానిక ప్రజలనూ, ముఖ్యంగా మహిళల నేతృత్వంలోని పంచాయతీలను సాధికారికంగా తీర్చిదిద్దడంపై కేంద్ర మంత్రి శ్రీ అమిత్ షా ప్రత్యేకంగా దృష్టిసారించారు. కొత్తగా నెలకొల్పిన ఎం-పీఏసీఎస్ లు గ్రామీణ ప్రాంతాల్లో స్వావలంబనను, ఆర్థిక సాధికారతనూ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

ఆర్థిక సేవలను అందించడం మాత్రమే కాకుండా.. గ్రామీణ సమాజం ఏకతాటిపైకి వచ్చి, సహకారంతో పని చేసే వేదికగానూ ఈ సంఘాలు నిలవనున్నాయి.

ఇటీవల త్రిపుర పర్యటన సందర్భంగా.. ఈశాన్య రాష్ట్రాలు సహా దేశవ్యాప్తంగా సహకార సంఘాలను బలోపేతం చేయడంపై ప్రముఖంగా దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా తెలిపారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార రంగం వెన్నెముక వంటిదనీ.. ఆర్థిక సమ్మిళితత్వానికీ, గ్రామీణ వ్యవసాయం, కుటీర పరిశ్రమల అభివృద్ధికీ, ఉపాధి కల్పనకూ, మహిళలు, సమాజ సాధికారతకు కీలకమైన చోదకంగా పనిచేస్తుందని శ్రీ షా విశ్వాసం వ్యక్తపరిచారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా నాయకత్వంలో.. 2021 జూలైలో సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటైంది. సహకార రంగంలోని క్షేత్రస్థాయి సంస్థ అయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను (పీఏసీఎస్) పునరుజ్జీవింపజేసే దిశగా ఇదొక ముఖ్యమైన ముందడుగు.

పీఏసీఎస్ లకు ఆర్థిక చేయూతనివ్వడం కోసం కొత్త తరహా ఉప-చట్టాలను ప్రవేశపెట్టారు. ఆ సంఘాల కార్యకలాపాలను విస్తరించడం ద్వారా వాటిని ఆత్మనిర్భరంగానూ, సుస్థిరంగానూ తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది.

'సహకార్ సే సమృద్ధి' అన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేయడం కోసం.. వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీలోనూ సహకార సంస్థను నెలకొల్పాలని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

దీనిని సాకారం చేసే దిశగా బహుళ ప్రయోజన పీఏసీఎస్ (ఎం-పీఏసీఎస్)ల ఏర్పాటు కోసం ఈ ఏడాది సెప్టెంబరులో 'మార్గదర్శిక'ను జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబోయే రెండు లక్షల కొత్త ఎం-పీఏసీఎస్ లు సమర్థవంతంగా పనిచేసేలా ఈ మార్గదర్శికను రూపొందించారు.

ఇప్పటి వరకు కొత్తగా ఏర్పాటు చేసిన 10,496 బహుళ ప్రయోజన పీఏసీఎస్ లు, డెయిరీ, మత్స్య సహకార సంఘాలలో.. 3,523 ఎం-పీఏసీఎస్ లు కాగా, 6,288 డెయిరీ సహకార సంఘాలుగా నమోదయ్యాయి. అదనంగా 685 కొత్త మత్స్య సహకార సంఘాలు కూడా నమోదయ్యాయి.

ఈ జాతీయ సదస్సులో దేశవ్యాప్తంగా దాదాపు 1,200 మంది ప్రతినిధులు పాల్గొనబోతున్నారు. వారిలో ఎం-పీఏసీఎస్ లు, డెయిరీ, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు ఉంటారు. వారిలో 400 మంది ప్రతినిధులు ఎం-పీఏసీఎస్ ల నుంచి ఉండగా, 700 మంది సహకార డెయిరీల నుంచి, 100 మంది మత్స్య సహకార సంఘాల నుంచి ఉన్నారు. వారితోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు, సహకార మంత్రిత్వ శాఖ, వివిధ సంబంధిత సంస్థల అధికారులు కూడా పాల్గొంటారు.

కొత్తగా ఏర్పాటైన సహకార సంఘాల నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపరిచే వ్యూహాలను చర్చించే వేదికగా ఈ సదస్సు ఉపయోగపడుతుంది. దానితోపాటు.. రైతులు, గ్రామీణ వర్గాలకు స్థిరమైన జీవనోపాధిని కల్పించడం, అదనపు ఆదాయ వనరులను అందించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే అవకాశాలను కూడా సదస్సులో చర్చిస్తారు.

జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్):జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జూబ్లీహిల్స్ లోని హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ అధ్యక్షులుగా బ్రహ్మాండభేరి గోపరాజు, ఉపాధ్యక్షులుగా మాసాది లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా మిక్కిలినేని రవీంద్రబాబు, సహాయ కార్యదర్శిగా చల్లా భాగ్యలక్ష్మి, కోశాధికారిగా భీమగాని మహేశ్వర్, డైరెక్టర్స్ గా కమలాకర్ చార్య, వెంకటాచారి, స్వేచ్ఛ వోటార్గుల్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎక్స్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ బ్యూరో చీఫ్ మహేశుని లక్ష్మయ్య నేత, పీపుల్స్ ఆవాజ్ చీఫ్ రిపోర్టర్ భారత సుదర్శన్ లు కమిటీ సభ్యులను కలిసి అభినందనలు తెలిపారు

లారీని ఢీకొన్న కారు.. ఒకరి మృతి

వేములవాడ, డిసెంబర్ 26: కామారెడ్డి రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావు పేట వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతిచెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

కరీంనగర్ ఎల్ ఎండీకి చెందిన పోలవేణి మంగ మృతిచెందగా, మాడిశెట్టి అశోక్, మాడిశెట్టి ఆద్య, పోలవేణి గట్టు బాబులు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

సంఘటనా స్థలికి బోయినపల్లి పోలీసులు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను 108లో ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బోయిన్ పల్లి ఎస్సై పృథ్వీరాజ్ తెలిపారు.

ఈ నెల 30న పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్‌ని నింగిలోకి పంపనున్నఇస్రో

న్యూ డిల్లీ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ నెల 30న రాత్రి 9.30 గంటలకు పీఎస్ఎల్వీ సీ-60 రాకెట్‌ని నింగిలోకి పంపనున్నది. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్లోని తొలి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగం చేపట్టనున్నది. ఈ రాకెట్ ద్వారా 400 కిలోల బరువుతో రూపొందించిన స్పాడెక్స్ అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జంట ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టబోతున్నది. ఈ నెల 5న ఇస్రో విజయవంతంగా ప్రోబా-3 మిషన్‌ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయవంతమైన ప్రయోగం తర్వాత, ఇస్రో ప్రస్తుతం పీఎస్ఎల్వీ సీ-60 ప్రయోగానికి పూర్తి స్థాయి సిద్ధమైంది. ప్రయోగంలో భాగంగా రాకెట్ అనుసంధాన పనులను ఇస్రో పూర్తి చేసింది. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ బిల్డింగ్‌లో అనుసంధాన పనులు పూర్తి చేసుకున్న రాకెట్‌ని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. ప్రయోగ వేదిక వద్దనున్న మొబైల్ సర్వీస్ టవర్కి తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత రాకెట్ ఎంఎస్టీ వద్దకు చేర్చారు. రాకెట్ శిఖర భాగాన ఉపగ్రహాన్ని అమర్చి ప్రయోగానికి సిద్ధం చేయనున్నారు. సాధారణంగా పిఫ్ భవనంలో రాకెట్ రెండు దశల వరకు అనుసంధానం చేసి ఎంఎస్టీకి తరలిస్తారు. అక్కడే మూడు, నాలుగు దశలను అనుసంధానం చేసి ఉపగ్రహాన్ని అమర్చే ప్రక్రియను పూర్తి చేస్తారు. తొలిసారిగా పిఫ్ భవనంలోనే పీఎస్ఎల్వీ సీ-60 నాలుగు దశలను అనుసంధానం చేశారు. రాకెట్ సంబంధించిన అన్ని పనులు పూర్తయ్యాక ప్రయోగం కోసం కౌంట్ డౌన్ ప్రారంభిస్తారు. అంతరిక్షంలో స్పేస్ షెటిల్ డాకింగ్ చేసేందుకు, అన్ డాకింగ్ చేసేందుకు అవసరమైన సాంకేతికను అభివృద్ధి చేయడం ఈ మిషన్ లక్ష్యం. పీఎస్ఎల్వీ ద్వారా రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి అంతరిక్షంలో డాకింగ్‌ని చేసేందుకు స్పాడెక్స్ మిషన్ ఖర్చుతో కూడుకున్న సాంకేతిక ప్రదర్శన మిషన్ అని ఇస్రో పేర్కొంది. చంద్రుడి నమూనాలను తీసుకురావడం, భారత్ అంతరిక్ష కేంద్రం నిర్మాణం తదితర లక్ష్యాలకు ఈ సాంకేతికత చాలా అవసరమని ఇస్రో తెలిపింది. మిషన్ విజయవంతమైతే.. స్పేస్ డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న ప్రపంచంలోని నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. ఈ నెల 9న ప్రోబా-3 మిషన్ విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ సోమ్నాథ్ మాట్లాడారు. త్వరలోనే స్పాడెక్స్ అనే స్పేస్డాకింగ్ ప్రయోగం నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ప్రయోగానికి రాకెట్ సిద్ధంగా ఉందని.. ప్రయోగం చివరి దశలో ఉన్నామని.. డిసెంబర్‌లోనే ప్రయోగం చేపట్టవచ్చని చెప్పారు. ఈ మిషన్లో రెండు చిన్న వ్యోమనౌకలు (ఒక్కొక్కటి 220 కిలోల బరువు) ఉంటాయి. ఈ రెండింటిలో ఏకకాలంలో ఇస్రో నింగిలోకి పంపి.. 470 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలో 55 డిగ్రీల వంపుతో కక్ష్యలో ప్రవేశపెడుతుంది. ఇక ఇస్రోకు ఈ ఏడాది ఇదే ఆఖరి మిషన్ కావడం విశేషం. రాబోయే రోజుల్లో పలు కీలక ప్రయోగాలు చేపట్టబోతున్నది.

రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి.. ఎమ్మెల్యే బొజ్జు పటేల్

-కడెం ఆయకట్టు రబీ పంటలకు జనవరి 5న నీటి విడుదల

ఆదిలాబాద్, డిసెంబర్ 26: కడెం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ ఆయకట్టు కింద రబీ పంటలకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కడెం, దస్తురాబాద్, జన్నారం రైతులతో కడెం ప్రాజెక్టు ఆయకట్టు కింద రబీ పంటలకు సాగునీటి విడుదలపై ఇరిగేషన్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల ముఖాముఖి కార్యక్రమం సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈనందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గత పదేళ్ల పాలనలో కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు చిల్లిగవ్వ ఇవ్వలేదని, దాని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి కడెం ప్రాజెక్టు మరమ్మత్తులకు రూ.9 కోట్ల 46 లక్షలు మంజూరు చేసిందని, ఇప్పుడు ప్రాజెక్టు సురక్షితంగా ఉందన్నారు. కడెం, దస్తురాబాద్, జన్నారం రైతుల పంట సాగునీరు సరపరాకై చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. జనవరి 5వ తేదీ కడెం ప్రాజెక్టు నుండి ఆయకట్టు రబీ పంటల కోసం నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు.

కొందరు మూర్ఖులు ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, ప్రజలేవరు అలాంటి తప్పుడు మాటలను అపోహలను నమ్మకూడదన్నారు. అలాగే సదర్ మట్ ఆయకట్టు కింద రబీ పంటలకు సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కడెం ప్రాజెక్టు ఈఈ రాథోడ్ విట్టల్, డీఈలు నవీన్, వెంకటేశం, ఏఈలు గణేష్ నాయక్, నితిన్, విశాల్, పాండవపూర్ పీఏసీఎస్ చైర్మన్ రామడుగు శైలజ, రమేష్ రావు, కడెం, జన్నారం, దస్తురాబాద్ మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మూడు కొత్త నేరవిచారణ చట్టాల అమలుపై న్యూఢిల్లీలో ఎన్‌సీఆర్‌బీతో సమీక్షా సమావేశం..

-అధ్యక్షత వహించిన హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, డిసెంబర్ 26: న్యూఢిల్లీలో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ)తో కలిసి మూడు కొత్త నేర విచారణ చట్టాల అమలు అంశంపై కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అఖిల భారతస్థాయిలో సీసీటీఎన్ఎస్ 2.0, నేషనల్ ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఎన్ఏఎఫ్ఐఎస్), జైళ్ళు, న్యాయస్థానాలు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్ ను ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్) 2.0తో ఏకీకృతం చేసి అమలులోకి తీసుకురావడంపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, ఎన్‌సీఆర్‌బీ డైరెక్టరు, హోం శాఖ, ఎన్‌సీఆర్‌బీ, ఎన్ఐసీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఐసీజేఎస్ 2.0 పరిధిలో కొత్త నేర విచారణ చట్టాలను పూర్తిస్థాయిలో అమలుచేసే ప్రక్రియను సుగమం చేయాల్సిందిగా ఎన్‌సీఆర్‌బీకి హోం మంత్రి సూచన చేశారు. ప్రతి రాష్ట్రంలో, ప్రతి కేంద్రపాలిత ప్రాంతంలో ఈ-సాక్ష్య న్యాయ శ్రుతి, ఈ-సైన్ , ఈ-సమన్లు (వంటి సేవలను వినియోగించాలని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.

టెక్నాలజీని ఉపయోగించుకోవడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని కేంద్ర హోం మంత్రి ప్రధానంగా ప్రస్తావిస్తూ... అన్ని క్రిమినల్ కేసులకు ముందుగా నిర్ధారించిన దశలు, నిర్దిష్ట కాలావధులను అనుసరించి కేసు నమోదు స్థాయి నుంచి కేసు పరిష్కారం అయ్యే వరకు కూడా సమాచారాన్ని రూపొందించాలనీ, దీనివల్ల బాధితులకూ, ఫిర్యాదిలకూ మేలు కలుగుతుందనీ హోం మంత్రి అన్నారు. ముందుగా నిర్ధారించిన కాలావధుల ప్రకారం అలర్ట్ లను దర్యాప్తు అధికారులతోపాటే ఉన్నతాధికారులకు పంపించడంవల్ల దర్యాప్తు ప్రక్రియలో వేగాన్ని తీసుకురావడంలో ఈ ప్రక్రియ తోడ్పడుతుందని ఆయన అన్నారు. హోం శాఖ, ఎన్‌సీఆర్‌బీల అధికారుల తో కూడిన ఒక బృందం రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో సాంకేతిక ప్రాజెక్టులను మరింతగా ఉపయోగించుకొనేటట్లు చూడడడనికీ, చేతనైన అన్ని విధాలుగానూ సాయాన్ని అందించడానికీ రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు వెళ్లాలుఉండాలని ఆయన స్పష్టం చేశారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్), ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్)ల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఉండాలని, దీనికోసం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సీనియర్ పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశమవుతూ ఉండాలని శ్రీ అమిత్ షా ప్రధానంగా ప్రస్తావించారు. గుర్తు తెలియని మృతదేహాలనూ, తప్పిపోయినవారినీ గుర్తుపట్టడానికి బయోమెట్రిక్ టెక్నాలజీని ఉపయోగించాలని కూడా ఆయన సూచించారు. దర్యాప్తు అధికారులు, నేర విచారణ వ్యవస్థలో భాగమైన ఇతర ఆసక్తిదారులకు మేలు కలిగేటట్లు డేటా ప్రధాన ప్లాట్‌ఫాంను ఎన్‌సీఆర్‌బీ సిద్ధం చేయాలని కేంద్ర హోం మంత్రి అన్నారు. కొత్త నేర విచారణ చట్టాలనూ, ఎన్ఏఎఫ్ఐఎస్‌ను సాంకేతికత ప్రధాన పద్ధతుల్లో అమలుచేస్తున్నందుకు ఎన్‌సీఆర్‌బీని ఆయన అభినందించారు.

అంబేద్కర్‌కు భారత రత్న ఇచ్చిందే బిజెపి

-కాంగ్రెస్ పై మండి పడ్డ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్

హైదరాబాద్, డిసెంబర్ 26: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కరస్మార్తితో బీజేపీ పార్టీ ముందుకు కెళ్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ బీజేపీ స్టేట్ ఆఫీస్ లో వాజ్పేయీ శతజయంతి వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం కోసం మాట్లాడటం దారుణమన్నారు. అంబేద్కర్ కు అడుగడుగునా అవమానించిన కాంగ్రెస్ కు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. 1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరగాంధీ సహా 21 మందికి భారత రత్న ఇచ్చారని, కానీ అంబేద్కర్ ను ఎందుకు విస్మరించిందో కాంగ్రెస్పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, అబద్ధాలల్లో కాంగ్రెస్ పార్టీకి అస్కార్ అవార్డు ఇవ్వొచ్చని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని అన్నారు. అబద్ధాలతో ముందుకు వెళుతున్న పార్టీ కాంగ్రెస్ అంటూ విమర్శించారు.

దేశ ప్రజల స్ఫూర్తి ప్

గ్రామీణ స్థానిక సంస్థల సాధికారతకే ఈ యునైటెడ్ గ్రాంట్‌లు నిర్దిష్ట ప్రాంతాల సమస్యలను తీర్చడానికే వీటి మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 'పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్ల'తోపాటు యునైటెడ్ రెండో వాయిదా రూపంలో రూ.1598.80 కోట్లను ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేసింది. ఈ నిధులు ఆ రాష్ట్రంలో అర్హత కలిగిన మొత్తం 75 జిల్లా పంచాయతీలు, 826 బ్లాక్ పంచాయతీలతోపాటు 57,691 గ్రామ పంచాయతీలకు ఇస్తారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ స్థానిక సంస్థలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్లు, అదే ఆర్థిక సంవత్సరానికి యునైటెడ్ గ్రాంట్లలో రెండో వాయిదా రూపంలో రూ. 420.9989 కోట్లే కాక, నిలిపి ఉంచిన యునైటెడ్ గ్రాంట్ల ఒకటో వాయిదా రూ.25.4898 కోట్లను కూడా విడుదల చేశారు. ఈ నిధులను అర్హత కలిగిన 13,097 ఎన్నికైన గ్రామ పంచాయతీలకూ, 650 బ్లాక్ పంచాయతీలకూ రాష్ట్రంలోని మొత్తం 13 జిల్లా పంచాయతీలకూ ఇస్తారు.

కేంద్ర ప్రభుత్వం పదిహేనో ఆర్థిక సంఘం (టీఎ ఎఫ్‌సీ) గ్రాంట్లను రాష్ట్రాలలో గ్రామీణ స్థానిక సంస్థలకు విడుదల చేయాలని పంచాయతీరాజ్ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖల (తాగునీరు, పారిశుధ్యంల విభాగం) ద్వారా సిఫార్సు చేస్తే, ఆర్థిక శాఖ ఆ నిధులను విడుదల చేస్తుంది. కేటాయించిన గ్రాంట్లను ఒక ఆర్థిక సంవత్సరంలో రెండు వాయిదాల రూపంలో ఇవ్వాలని సిఫార్సు చేసి, ఆ ప్రకారం విడుదల చేస్తారు.

యునైటెడ్ గ్రాంట్లను పంచాయతీ రాజ్ సంస్థలు (పీఆర్‌ఐలు), గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్‌ఎల్‌బీలు) రాజ్యాంగ పదకొండో షెడ్యూలులో ఉల్లేఖించిన ఇరవై తొమ్మిది (29) అంశాల కింద జీతాలు, ఇతర సిబ్బంది ఖర్చులు మినహా నిర్దిష్ట ప్రాంతాల ముఖ్యావసరాలను తీర్చడానికి వినియోగించుకొంటాయి. టైడ్ గ్రాంట్లను పారిశుధ్య నిర్వహణ, ఓడీఎఫ్ స్థితి నిర్వహణల వంటి ప్రాథమిక సేవల కోసం ఉపయోగించవచ్చు. ఇంకా దీనిలో గృహ వ్యర్థాల నిర్వహణ, శుద్ధి, మానవ విసర్జనలు, ఇతరత్రా వ్యర్థాల నిర్వహణకు తోడు, తాగునీటి సరఫరా, వాననీటి ఇంకుడుగుంతల నిర్వహణ, వాటర్ రీసైక్లింగ్ వంటివి కూడా కలిసి ఉంటాయి.

భారతదేశంలో క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరచే ప్రధాన ప్రయత్నంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వం పదిహేనో ఆర్థిక సంఘం గ్రాంట్లను నేరుగా పంచాయతీ రాజ్ సంస్థలకు (పీఆర్‌ఐలు), రూరల్ లోకల్ బాడీలకు (ఆర్‌ఎల్‌బీలు) మళ్ళించి, తద్వారా గ్రామీణ స్థానిక పాలన ముఖచిత్రంలో పెను మార్పులు తీసుకువస్తోంది. ఈ వ్యూహాత్మక ఆర్థిక సాధికారత కల్పన స్థానిక పాలనలో ఒక క్రాంతిని తెస్తూ, జవాబుదారుతనాన్ని పెంచి, పల్లెస్థాయిలో స్వయంసమృద్ధిని పెంచి పోషిస్తున్నది. ప్రధాని చెబుతున్న 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' (అందరితో కలిసి, అందరి అభివృద్ధి, అందరి విశ్వాసాన్ని గెల్చుకోవడం, అందరి ప్రయత్నాలు) అనే ఆశయానికి అనుగుణంగా ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజల ప్రాతినిధ్యాన్ని విస్తరిస్తూ, వృద్ధి ఫలాలను అన్ని వర్గాలవారికీ చేరవేయడంలో ఒక కీలక పాత్ర పోషిస్తోంది. సాధికారతను పొందిన ఈ స్థానిక సంస్థలు మార్పునకు ఒక శక్తిమంతమైన ఇంజిన్లుగా పనిచేస్తూ, ప్రతి ఒక్క గ్రామం తన సొంత భవితను తీర్చిదిద్దుకొంటూ దేశ సమృద్ధిలో తన వంతు పాత్రను పోషించి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) గమ్యాన్ని భారత్ చేరుకొనేటట్టుగా ఈ సంస్థలు సారథ్య బాధ్యతను తీసుకొంటున్నాయి.

వీర బాల దివస్ సందర్భంగా సాహిబ్‌జాదేల అసమాన సాహసం, త్యాగాన్ని స్మరించుకున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:ఈ రోజు వీర బాల దివస్ సందర్భంగా సాహిబ్‌జాదేల అసమాన సాహసం, త్యాగాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్మరించుకున్నారు.

పరాక్రమానికి, విలువల పట్ల అంకితభావానికి వారి త్యాగం గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని శ్రీ మోదీ అన్నారు. మాతా గుజ్రీజీ, శ్రీ గురు గోవింద్ సింగ్‌జీల ధైర్యసాహసాలను సైతం గుర్తు చేసుకున్నారు.

"ఈ రోజు వీర బాల దివస్ సందర్భంగా సాహిబ్‌జాదేల అసమాన సాహసం, త్యాగాలను మనం స్మరించుకుంటున్నాం. చిన్న వయసులోనే తాము నమ్మిన విశ్వాసంపై, నియమాలపై దృఢంగా నిలిచారు. పరాక్రమానికి, విలువల పట్ల అంకితభావానికి వారి త్యాగం గొప్ప ఉదాహరణ. మాతా గుజ్రీజీ, శ్రీ గురు గోవింద్ సింగ్‌జీ ధైర్య సాహసాలను కూడా మనం గుర్తు చేసుకుందాం. న్యాయమైన, కరుణతో నిండిన సమాజ నిర్మాణంలో వారు ఎల్లప్పుడూ మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటారు"

ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్)(;మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు అయ్యారు. గురువారం ఉదయం ఆయనను మాసబ్‌ట్యాంక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల పోలీసుల విధుల అడ్డగింతపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా మరికొంత మందిపై బంజారాహిల్స్‌లో కేసు నమోదైంది. ఈకేసులో విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ఇంటి తలుపులు తెరవలేదు. మరోవైపు, బిఆర్ఎస్ కార్యకర్తలు ఆయన నివాసానికి భారీగా చేరుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

జీవితాల్లో వెలుగులు.... ప్రతి ఇంటికీ కుళాయి నీళ్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:తన ఇంట్లో కొత్త కుళాయి నుంచి వస్తున్న శుద్ధమైన నీటి ధారలను చూసి ముస్కాన్ అనే చిన్నారి ఆనందంతో చప్పట్లు కొట్టింది. దంహేడీ గ్రామంలో కనిపించిన సంబురమిది.. కుళాయిల ద్వారా నీటిని అందించడం ద్వారా అక్కడి ప్రజల జీవితాల్లో అనూహ్యమైన పరివర్తన వచ్చింది. ఉద్వేగానికి లోనైన ఆమె తల్లి.. ఈ సందర్భానికి గుర్తుగా ఓ చిన్న పూజ చేశారు. ఈ కుళాయి కేవలం ఓ సౌలభ్యం మాత్రమే కాదనీ, అంతకు మించినదనీ ఆమెకు తెలుసు. గౌరవానికీ, ఆరోగ్యానికీ ఇది ఆధారం. ఉజ్వల భవితకు అదొక భరోసా. ముస్కాన్ వరకైతే.. ఇక నీటి కోసం తల్లి ఇబ్బంది పడుతుందన్న చింత లేకుండా తాను ఆడుకోవచ్చు. మరోవైపు ఆ తల్లికి సమయం ఆదా కావడంతోపాటు పిల్లల ఆరోగ్యం గురించిన చింతను తగ్గించింది. ఓ ఇంటికి నీటిని అందించడమన్న ఈ చిన్న చర్య.. సుపరిపాలన ద్వారా ప్రజాజీవనం ఎంతలా అభ్యున్నతి చెందుతుందో సూచిస్తుంది.

ఈ పరివర్తన సుపరిపాల దినోత్సవ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని పురస్కరించుకుని ఏటా డిసెంబర్ 25న ఈ దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. పరిపాలన అంటే కేవలం నిర్వహణ మాత్రమే కాదనీ, ప్రతి పౌరుడి జీవితాన్నీ మెరుగుపర్చడమేనని ఈ రోజు మనకు గుర్తుచేస్తుంది. జవాబుదారీతనం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి ప్రధాన లక్ష్యాలుగా ఉన్న సుపరిపాలన సూత్రాలకు శ్రీ వాజ్‌పేయీ నాయకత్వం ఉదాహరణగా నిలిచింది.

ఆయన దార్శనికతకు అనుగుణంగా ఏటా డిసెంబరు 19 నుంచి 25 వరకు ప్రభుత్వం సుపరిపాలన వారోత్సవాలను (సుశాసన్ సప్తాహ) నిర్వహిస్తోంది. పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పాలనను బలోపేతం చేయడంపై ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం. జిల్లాల నుంచి గ్రామాల వరకు సుపరిపాలన భావనను వ్యాపింపజేస్తూ.. పరిపాలన పారదర్శకంగా, ప్రభావవంతంగా, జవాబుదారీతనంతో కూడినదిగా ఉండేలా చూడడం ఈ వారోత్సవాల లక్ష్యం. ప్రజల జీవితాల అభ్యున్నతి దిశగా పరిపాలనను అందించడంపై.. తన నిబద్ధతను వివిధ కార్యకలాపాల ద్వారా ప్రభుత్వం చాటుతోంది.

పరిపాలన అంటే.. ప్రధానంగా నిర్ణయం తీసుకోవడం, ఆ నిర్ణయాలను సమాజానికి ప్రయోజనం చేకూర్చే విధంగా అమలు చేయడం. సుపరిపాలన భావన మరింత విస్తృతమైనది. భాగస్వామ్యం, సమానత్వం, సుస్థిరతలపై ఇది ప్రధానంగా దృష్టిసారిస్తుంది. ఐక్య రాజ్య సమితి ప్రకారం సుపరిపాలనకు ఎనిమిది ప్రధాన లక్షణాలున్నాయి. అవి: - భాగస్వామ్యంతో కూడి ఉండాలి, ఏకాభిప్రాయ ఆధారితం, జవాబుదారీతనం, పారదర్శకత, స్పందించేదిగా ఉండాలి, ప్రభావశీలత, సమత, సమ్మిళితత్వం. అవన్నీ చట్టబద్ధమైన పాలనకు కట్టుబడి ఉండాలి. అత్యంత వెనుకబడిన వారూ తమ గొంతు వినిపించగల అవకాశంతోపాటు.. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వ నిర్ణయాలుండేలా ఈ సమగ్ర యంత్రాంగం భరోసా ఇస్తుంది.

సుపరిపాలన భావన భారతీయ సంప్రదాయంలో బలంగా ఇమిడి ఉన్నది. ప్రాచీన భారతదేశంలో రాజులు రాజధర్మానికి కట్టుబడి ఉండేవారు. అది పాలనలో నైతికతకూ, సత్ప్రవర్తనకూ మార్గదర్శక సూత్రాలను అందించేది. మహాభారతం, రామాయణం వంటి ఇతిహాసాలు ఆదర్శవంతమైన పాలకుడి లక్షణాలను వివరిస్తాయి. న్యాయం, ధర్మం, ప్రజల సంక్షేమం ప్రాధాన్యాన్ని అవి స్పష్టంగా పేర్కొంటాయి. ఈ ప్రాచీన సూత్రాలు నేటికీ ఆచరణీయమే. పాలన ఎల్లప్పుడూ చిత్తశుద్ధి, కారుణ్యాలతో కూడి ఉండి.. సేవనే లక్ష్యంగా ఉండాలని అవి గుర్తుచేస్తాయి. 'జల్ జీవన్ మిషన్' ఈ కాలాతీత విలువలకు ఆధునిక అభివ్యక్తి. సామాజిక న్యాయానికి అనుగుణంగా ఉన్న పరిపాలన వల్ల సమాజంలోని అత్యంత బలహీన వర్గాలకు ఎన్ని ప్రయోజనాలను అందించగలదో దీని ద్వారా స్పష్టంగా వెల్లడవుతుంది.

2019లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జల జీవన్ మిషన్ ను ప్రకటించిన సమయంలో పరిస్థితి భయంకరంగా ఉండేది. గ్రామీణ కుటుంబాల్లో కేవలం 17% ఇళ్లకు మాత్రమే కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయి. 15 కోట్ల కుటుంబాలు నీటి కోసం బయటి వనరులపైనే ఆధారపడి ఉన్నాయి. ఇది అసౌకర్యం మాత్రమే కాదు.. ఇది దినదిన పోరాటం.. ముఖ్యంగా నీటికొరత ఉన్న ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం. ఈ పథకం 12 కోట్ల కొత్త కుళాయి నీటి కనెక్షన్లను అందించింది. దాంతో ఈ ఏడాది డిసెంబరు 23 నాటికి దేశవ్యాప్తంగా కుళాయి నీటి కనెక్షన్ల సంఖ్య మొత్తం 15.38 కోట్లకు చేరడానికి విశేషంగా తోడ్పడింది. నీటి సదుపాయం పొందడానికి ఏ ఇల్లూ మినహాయింపు కాదన్న భరోసాను అందించడం ద్వారా లక్షలాది మందికి ఈ కార్యక్రమం ఆశాజ్యోతిగా మారింది.

జల్ జీవన్ మిషన్ విజయంలో పారదర్శకత, ప్రతిస్పందన అంతర్భాగాలుగా ఉన్నాయి. కుళాయి నీటి కనెక్షన్ల పురోగతిపై వాస్తవిక గణాంకాలు ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయి.

విశ్వసనీయ వాతావరణాన్ని సృష్టించడంతోపాటు వనరుల వినియోగం సమర్థవంతంగా జరుగుతుండడాన్ని ఇది సూచిస్తుంది. ఫిర్యాదుల పరిష్కారం, నాణ్యతను పర్యవేక్షించడం కోసం సామూహిక సమావేశాలు వేదికలుగా ఉపయోగపడతాయి. పారదర్శకత, జవాబుదారీతనం సూత్రాల పట్ల ఈ రకమైన నిబద్ధత సుపరిపాలనకు ప్రమాణంగా నిలుస్తుంది. తమ భావాలను వినిపించగలమన్న విశ్వాసాన్నీ, తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకాన్నీ ఇది ప్రజలకు అందిస్తుంది.

కుళాయిల ద్వారా నీళ్లు రావడమన్న తక్షణ ఫలితానికి మాత్రమే జల్ జీవన్ మిషన్ ఫలితాలు పరిమితం కాలేదు. మహిళలు నీటిని తేవడం కోసం గంటల తరబడి సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా ఇది ఉపయోగపడుతుంది. విద్య, ఉద్యోగ కార్యకలాపాలకూ, లేదా విశ్రాంతి తీసుకోవడానికీ వారికి అవకాశం కల్పిస్తుంది. పిల్లలకు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను తగ్గించి, మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. అంతేకాకుండా చదువులతోపాటు ఆటపాటలపై దృష్టిపెట్టడానికి అవకాశం కల్పిస్తుంది. మానవ జీవితంలో ఒకదానితో మరొకటిగా ముడిపడి ఉన్న అంశాలను సుపరిపాలన ఏ విధంగా అనుకూలంగా మారుస్తుందో ఈ పరిణామాలు వివరిస్తాయి. వ్యక్తిగత పరిష్కారాలకు బదులు సుపరిపాలన మొత్తం సమాజం అభ్యున్నతిని సాధిస్తుంది.

సమత, సమ్మిళితత్వ సూత్రాలు ఈ కార్యక్రమానికి కేంద్ర బింధువులుగా నిలుస్తాయి. గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన సమాజాల్లో స్వచ్ఛమైన నీటి సదుపాయం ఒకప్పుడు తీరని కలగా ఉండేది. జల్ జీవన్ మిషన్ సాధికారతకు చిహ్నంగా మారింది. శుభ్రమైన నీటిని అందించడం అన్న ప్రాథమిక సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. సాధికారత, సమతలను సాధించడం కోసం పరిపాలనను సాధనంగా భావించే తన నిబద్ధతను ప్రభుత్వం పునరుద్ఘాటించింది. సుపరిపాలన సూత్రాలు ఆధారంగా ఉన్న నాయకత్వం విప్లవాత్మక మార్పుల దిశగా ప్రేరణ అందించగలదనడానికి ఈ కార్యక్రమం ఉదాహరణగా నిలుస్తుంది.

ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి జల్ జీవన్ మిషన్‌కే పరిమితం కాలేదు. ప్రధానమంత్రి ఆవాస యోజన (పీఎంఏవై), ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై), ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ప్రజల వివిధ అవసరాలను తీర్చడం కోసం అవలంబిస్తున్న సమగ్ర విధానాన్ని ప్రతిబింబిస్తాయి. తక్కువ ధరలోనే ఇంటి సదుపాయంతోపాటు ఆర్థిక చేయూతను అందించడం నుంచి ఆరోగ్య సేవలతోపాటు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం వరకూ.. సుపరిపాలన సమ్మిళిత అభివృద్ధికి ఎలా బాటలు వేస్తుందో ఈ కార్యక్రమాలు చాటుతాయి.

ముస్కాన్ ఇంట్లో నవ్వులు నిండిన తీరు.. సుపరిపాలన ద్వారా ఏం సాధించగలమో ప్రభావవంతంగా వివరిస్తుంది. కొన్ని సమస్యలనే గుర్తించడమో లేదా చిన్నచిన్న బాధ్యతలను నెరవేర్చడమో కాదు.. సుపరిపాలన ప్రతి పౌరుడి జీవితాన్ని మెరుగుపరుస్తుంది. ఈ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా.. ప్రజల గొంతు వినే, ప్రతిస్పందించే, అభ్యున్నతి కోసం కృషిచేసే పాలనకు జల జీవన్ మిషన్ ఆశాజనకమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఆశ, పురోగతుల కథనం.. అందరి గౌరవానికీ భరోసా. కాలాతీతమైన రాజధర్మ ఆదర్శాలు, సమ్మిళిత అభివృద్ధి దార్శనికత సుపరిపాలనలో ప్రతిధ్వనిస్తాయి.

విద్యార్థుల ఫీజులు బకాయిలు చెల్లించాలి

-జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడి
-బిజెపి రాజ్య సభ సబ్యులు ఆర్.కృష్ణయ్య పిలిపు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణా రాష్ట్రము లో 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ

జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడికి బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు , బిజెపి రాజ్య సభ సబ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు.గురువారం ప్రెస్ క్లబ్ లో బి.సి విద్యార్థుల కోర్ కమిటీ సమావేశం బి.సి విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావీశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు.

"కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదని అందుకు ప్రభుత్వంపై వత్తిడి పెంచడానికి జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఖీఆ, ఓఖీ కార్యాలయాలు ముట్టడికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వల్లాస్ చంద్రశేఖర్ గౌడ్, యదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాందేవ్ బాబా రాజేందర్,రామ్మోటి ,నీల వెంకటేష్ ,అంజి తదితరు పాల్గొన్నారు

'వికసిత భారత్' లక్ష్యం దిశగా మహాసముద్రాల అన్వేషణ కీలకం: మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:విపత్తు హెచ్చరికలలో భారత్ నేడు అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా అవతరించిందనీ, ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలకూ సేవలందిస్తోందనీ కేంద్ర శాస్త్ర-సాంకేతికతల శాఖ సహాయ (స్వతంత్ర హోదా), భౌగోళిక విజ్ఞాన శాఖ, పీఎంవో సహాయక, అణుశక్తి శాఖ, అంతరిక్ష శాఖ, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. 2004లో సంభవించిన హిందూ మహా సముద్ర సునామీకి 20 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో.. ఇన్ కోయిస్ (భారత జాతీయ మహాసముద్ర సమాచార వ్యవస్థా కేంద్రం)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

2004లో సునామీ విషాదం అనంతరం ఏర్పడిన ఇన్ కోయిస్.. 2014 తర్వాత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నుంచి లభించిన స్థిరమైన సహకారం, ఆయన ఈ సంస్థకు ఇచ్చిన ప్రాధాన్యం వల్ల వేగంగా పురోగతి సాధించిందని మంత్రి గుర్తుచేశారు. ఈ తరహా సంస్థల్లో ప్రపంచంలో అత్యాధునికమైనదిగా గుర్తింపు పొందిందన్నారు.

'డీప్ సీ మిషన్' సహా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి మోదీ ప్రకటించిన సముద్ర సంబంధిత కార్యక్రమాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు. సముద్ర పరిశోధన, విపత్తుల సన్నద్ధతలో భారత్ సాధించిన పురోగతిని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు.

ప్రపంచ స్థాయి విపత్తు హెచ్చరిక వ్యవస్థలను అందించడంలో భారత్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోందని మంత్రి ఉద్ఘాటించారు. భద్రత, సుస్థిరతలను పెంపొందించడంలో శాస్త్రీయ పురోగతి పాత్ర అత్యంత కీలకమైనదని స్పష్టం చేశారు.

భారత్ లో 10,749 మందినీ, ప్రపంచవ్యాప్తంగా 2,30,000 మంది ప్రాణాలను బలిగొన్న విపత్కర సునామీ విలువైన పాఠాలు నేర్పిందనీ, అనంతరం ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే దిశగా విధానాలు రూపొందాయనీ డాక్టర్ జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు. "ఈ విషాదం.. ఇన్ కోయిస్ వంటి సంస్థల స్థాపన అవశ్యకతను తెలియజేసింది. జీవన భద్రత, జీవనోపాధికి భరోసానివ్వడంలో భారత నిబద్ధతకు ఇప్పుడీ సంస్థ నిదర్శనంగా నిలుస్తోంది" అన్నారు.

అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన భారత ముందస్తు సునామీ హెచ్చరిక వ్యవస్థ భారత విపత్తు సన్నద్ధతకు మూలాధారంగా నిలిచింది.

యునెస్కోతో ప్రస్తుత సహకారాన్నీ, అత్యంత ప్రభావిత ప్రాంతాల్లో సామాజిక పునరుద్ధరణను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న సునామీ సంసిద్ధతా చర్యలనూ మంత్రి ప్రస్తావించారు. ఈ కార్యక్రమం కింద 24 భారతీయ సమూహాలను గుర్తించడాన్ని.. సమాజ కేంద్రీకృత విధానానికి నిదర్శనంగా పేర్కొన్నారు.

తీరప్రాంతంలో, సమృద్ధిగా ఉన్న వనరులను సుస్థిరమైన మార్గాల్లో అన్వేషించి, వాటిని పరిరక్షించాలని సూచించారు. "సముద్ర లోతుల్లో అన్వేషణ, బయోఈ3 (పర్యావరణం, ఉపాధి, ఆర్థికవ్యవస్థల కోసం బయోటెక్నాలజీ) లాంటి మా కార్యక్రమాలు జీవవైవిధ్యాన్ని పెంపొందించడమే కాకుండా జాతీయ శ్రేయస్సుకు దోహదం చేసే వ్యవస్థను సృష్టిస్తున్నాయి" అని ఆయన చెప్పారు

భవిష్యత్తులో అంతరిక్షం, సముద్ర కార్యకలాపాల్లో ఏకకాలంలో పురోభివృద్ధి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ రెండు రంగాల్లో భారత్ అగ్రగామిగా మారుతుందని మంత్రి ఆకాంక్షించారు. "సముద్ర అంతర్భాగంలోకి ఒక భారతీయున్ని, అంతరిక్షంలోకి మరొకరిని పంపించేందుకు మేం ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం. బహుశా 2026 నాటికి ఈ చారిత్రక మైలురాయిని మనం చేరుకోవచ్చు" అని ఆయన ప్రకటించారు.

విధానాలకు, శాస్త్రానికి మధ్య సమన్వయాన్ని డా.జితేంద్ర సింగ్ ప్రశంసిస్తూ, అంతరిక్షం, సముద్ర విజ్ఞాన శాస్త్రం లాంటి రంగాల్లో వేగంగా సాధిస్తున్న అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహమే కారణమని అన్నారు.

యునెస్కోతో కేటగిరీ 2 శిక్షణా కేంద్రాన్ని నిర్వహించే ఇన్‌కాయిస్ ద్వారా అంతర్జాతీయ సహకారంలో భారత్ పోషిస్తున్న చురుకైన పాత్రను డా. జితేంద్ర సింగ్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇది సామర్థ్య నిర్మాణ కేంద్రంగా, సముద్ర ఆధారిత విపత్తు నిర్వహణలో విజ్ఞానాన్ని పంచుకునే కేంద్రంగా వ్యవహరిస్తుంది. 2030 నాటికి 100 శాతం సునామీని ఎదుర్కొనే సమాజాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఓషన్ డికేడ్ సునామీ కార్యక్రమంలో ఇన్‌కాయిస్ పోషిస్తున్న చురుకైన భాగస్వామ్యాన్ని ఆయన గుర్తించారు. "ఇలాంటి కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్థిరమైన తీరప్రాంత సమూహాలను ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

వీటికి అదనంగా ఉప్పెనలు, పెద్ద అలలు లాంటి సముద్ర సంబంధిత ప్రమాదాలతో సహా సునామీ హెచ్చరికలను సమగ్ర బహుళ విపత్తు హెచ్చరికల వ్యవస్థగా ఏకీకృతం చేయాల్సిన అవసరం గురించి మంత్రి ప్రధానంగా చర్చించారు. ఈ తరహా కార్యక్రమాలు భారత సునామీ హెచ్చరికల సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు పెరుగుతున్న సముద్ర విపత్తుల సంక్లిష్టతను పరిష్కరిస్తుంది. "ఇలా ముందుచూపుతో వ్యవహరించే విధానం, భవిష్యత్తులో ఎదురయ్యే విపత్తుల నుంచి ప్రాణాలను, జీవనోపాధి వ్యవస్థలను రక్షిస్తుంది" అని ఆయన వివరించారు.

2047 భారత్ లక్ష్యంలో ఇన్‌కాయిస్ ముఖ్య పాత్ర పోషిస్తుందని మంత్రి ప్రసంగాన్ని ముగించారు. "నిరుపయోగంగా ఉన్న వనరులను అన్వేషించి, విపత్తులను ఎదుర్కొనేందుకు సంసిద్ధమవడం ద్వారా స్వావలంబన సాధించిన, స్థిరమైన భారత్ ను నిర్మించడంలో ఇన్‌కాయిస్ కీలకపాత్ర పోషిస్తుంది" అని స్పష్టం చేశారు.

భౌగోళిక శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా.ఎం. రవిచంద్రన్, ప్రముఖ శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి మార్గం నిర్దేశిస్తూనే, రెండు దశాబ్దాలుగా సాధించిన విజయాలను జరుపుకోవడానికి వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది.

చెరువులో దూకి ఎస్సై , కానిస్టేబుల్ సహా ముగ్గురి ఆత్మహత్య

నిజామాబాద్, డిసెంబర్ 26: కామారెడ్డి జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న సాయి కుమార్ బిబిపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శృతి తో పాటు మరో వ్యక్తి చెరువులు దూకి ఆత్మహత్య చేసుకున్నారు

వీరు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారన్నదే ఇప్పటివరకు తెలియలేదు బుధవారం సాయంత్రం నుండి ఎస్ఐ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో పోలీసులు ఆయన అనుమానం వచ్చింది కామారెడ్డి జిల్లాలోని వడ్లూరు చెరువు ప్రాంతంలో గల పెద్ద చెరువు వద్ద ఎస్సై సాయికుమార్ కారు చెప్పులు కనిపించడంతో పలువురికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు.

వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా బిక్కనూర్ ఎస్సై సాయికుమార్ కు చెందిన కారుగా గుర్తించారు. గాంధారి మండలానికి చెందిన శృతి బిబిపేట పో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధం

- మెదక్ జిల్లా నుండి 365 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపిక జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 26: ఒక వండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నందుకు శుభ,్ ఎ్ రిణ్ా వంగ్ా పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా మెదక్ నుండి యువతి యువకుల కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, ఫుట్బాల్ , టేబుల్ టెన్నిస్ మరియు అత్య – పత్య క్రీడాకారులు గురువారం రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడానికి పంపించడం జరిగిందని అన్నారు. వీరందరూ మహబూబ్నగర్, హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స, ఆత్యాపాత్య, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కరాటే, ఖో-ఖో, కిక్ బాక్సింగ్, ఉషు, బాక్సింగ్, సేపక్ తక్ర, సాఫ్ట్ బాల్, యోగ మరియు టేబుల్ టెన్నిస్ క్రీడలలో బాలబాలికలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు . అన్ని క్రీడలలో కలిపి మొత్తం 199 మంది బాలికలు 168 మంది బాలురు మొత్తం 367 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని వివరించారు. . ఈరోజు జిల్లా నుండి కబడ్డీ క్రీడాకారులు 12 మంది బాలురు 12 మంది బాలికలు మొత్తం 24 మంది క్రీడాకారులతో కూడిన జిల్లా జట్టు తో పాటు 2 టీం మేనేజర్ మరియు కోచ్లు ఉన్నారని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. ముందుకు పోతున్నామన్నారు.మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో.. పనిచేస్తున్నామన్నారు పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. పగడ్బందీగా ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. అని కలెక్టర్ వివరించారు. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయన్నారు. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప్పోటీలో మరో ప్రత్యేకత అన్నారు. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడా భిమానులు పాలుపంచు కుంటున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భువనగిరి హైవేపై రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

నల్గొండ, డిసెంబర్ 26: భువనగిరి హైవేపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన ఐదుగురిని భువనగిరి ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ నుంచి హైదరాబాద్ వెళుతుండగా..

వరంగల్ నుంచి హైదరాబాద్ కు ఓ కుటుంబం కారులో వెళుతున్నారు. జాతీయ రహదారిలో అదుపు తప్పడంతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. కారులో ఉన్న ఐదుగురికి తలకు గాయాలయ్యాయి.

మధ్య తరగతికి బిగ్ రిలీఫ్.. ఆదాయం పన్ను శ్లాబ్‌ల్లో నిర్మలమ్మ మ్యాజిక్.. రూ.15 లక్షల వరకూ నో టాక్స్..

న్యూఢిల్లీ, డిసెంబర్ 26:ప్రతి ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెడతారు. గతంలో ఫిబ్రవరి నెల చివరి రోజు సాయంత్రం ప్రవేశ పెడితే, తర్వాత మధ్యాహ్నానికి మార్చేశారు. ఇప్పుడు ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ సమర్పిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. బడ్జెట్‌లో వేతన జీవుల నుంచి వ్యాపారులు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌ల వరకూ ప్రతి ఒక్కరూ ఆదాయం పన్నులో మార్పులూ చేర్పులూ ఉంటాయా.. అన్న కోణంలో చూస్తూ ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 ఆర్థిక సంవత్సరంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే లక్షలాది మంది పన్ను చెల్లింపు దారులకు రిలీఫ్ కల్పించాలని నిర్మలా సీతారామన్ భావిస్తున్నారు. పట్టణాల్లో నివసించే వారికి రూ.15 లక్షల వరకూ పన్ను పరిధి నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంది. తద్వారా మధ్య తరగతి వర్గానికి ఉపశమనం కల్పించడంతోపాటు వస్తు వినియోగ వృద్ధిని ప్రోత్సహించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇంటి అద్దెలు, పొదుపు పథకాల్లో మదుపునకు పన్ను మినహాయింపును రద్దు చేస్తూ 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మాత్రమే ఈ బెనిఫిట్లు లభిస్తాయి.

కొత్త ఆదాయం పన్ను విధానంలో రూ.3-15 లక్షల్లోపు ఆదాయం కల వారిపై 5-20 శాతం మధ్య పన్ను విధిస్తారు. అంత కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ఆదాయం చెల్లించాల్సి ఉంటుంది. రూ.3 లక్షల ఆదాయం వరకూ పన్ను రాయితీ, రూ.3-7 లక్షల్లోపు ఆదాయం కల వారు ఐదు శాతం, రూ. 7-10 లక్షల్లోపు 10 శాతం, రూ.10-12 లక్షల్లోపు ఆదాయం గల వారు 15 శాతం, రూ.12-15 లక్షల్లోపు ఆదాయం కల వారు 20 శాతం, రూ.15 లక్షలు, అంతకంటే ఎక్కువ ఆదాయం కల వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

భారత పన్ను చెల్లింపు దారులు రెండు వేర్వేరు ఆదాయం పన్ను విధానాల్లో తమకు ఇష్టమైన దాన్ని ఆప్ట్ చేసుకోవచ్చు. వారసత్వంగా వస్తున్న పాత ఆదాయం పన్ను విధానం ద్వారా ఇంటి అద్దెలు, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లింపులు, నేషనల్ సేవింగ్స్ వంటి పొదుపు పథకాల్లో మదుపు, సొంతింటి రుణంపై వడ్డీ చెల్లింపు తదితర అంశాలపై పన్ను మినహాయింపు లభిస్తుంది. 2020లో తీసుకొచ్చిన కొత్త ఆదాయం పన్ను విధానంలో తక్కువ పన్ను రేట్లు ఉన్నా ప్రధాన మినహాయింపులకు అనుమతించడం లేదు. పన్ను తగ్గింపుతో చాలా మంది నూతన ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటున్నారు.

ఎంత మేరకు ప్రభుత్వం మినహాయింపునిస్తుందన్న సంగతి ఫిబ్రవరి ఒకటో తేదీన బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించిన తర్వాత తెలుస్తుంది. రూ.10 లక్షల ఆదాయంపై 30 శాతం పన్ను వసూలు చేస్తున్నారు. అధిక ధరలతోపాటు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా వేతనాలు పెంచక పోవడంతో మధ్య తరగతి కుటుంబాలపై భారం పడుతోంది. ఇంటింటి బడ్జెట్లపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో మధ్య తరగతి ప్రజల నుంచి కేంద్రంపై ఒత్తిడి పెరుగుతున్నది.

బీబీ నగర్ మహిళా ఆర్మీ కళాశాల.. ప్రభుత్వంలో నేడు శిథిలమైపోయింది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, డిసెంబర్ 26: సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌లో గురుకుల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురవుతూనే ఉన్నాయి. గురుకులాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నేతలు నిలదీస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా బీబీ నగర్ డిగ్రీ కాలేజీలో నెలకొన్న పరిస్థితులపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.

ఒక నాడు దేశంలో నే మొదటి సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ కళాశాలగా కీర్తించబడ్డ బీబీ నగర్ డిగ్రీ కళాశాల రేవంత్ రెడ్డి ప్రజా(ప్రతీకార) ప్రభుత్వంలో నేడు శిథిలమైపోయింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఎంతో మంది మెరికల్లాంటి తెలంగాణ అమ్మాయిలు ఈ కాలేజికి వచ్చి శిక్షణలో రాటుదేలి అఆూ, ంఈఅంు, ఋూ: లాంటి పరీక్షలకు చివరి స్టేజ్ వరకు వెళ్లేవారు. వీళ్లు మేజర్ ఉషా శర్మ, రాఖీ చౌహాన్ లాంటి ఉక్కులాంటి ఆఫీసర్ల కనుసన్నల్లో పెరిగారు. ఇప్పుడు ఇదే తెలంగాణ పేద బిడ్డలను రేవంత్ రెడ్డి మళ్లీ చీకట్లోకి నెట్టేశారు అని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు.

బిల్డింగ్ ఓనర్ ఖాళీ చేయమన్నాడన్న ఏకైక సాకుతో ఉన్న వళంగా మా పేద బిడ్డలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా మరో చోటికి రాత్రికి రాత్రే తరలించారు. అక్కడ పనిచేసే మిలిటరీ సిబ్బందికి గత ఐదు నెలల నుండి జీతాలు లేవట. భారత సైన్యం బహుమతిగా ఇచ్చిన యుద్ధ ట్యాంకులు తుప్పు పడుతున్నాయి. ఇంత నాశనం చేసి మళ్లీ సిగ్గు లేకుండా విజయోత్సవాలు చేసుకున్నారు తెలంగాణ కాంగీయులు! ఛీ ఛీ.. అని ఆర్ఎస్పీ మండిపడ్డారు.

గతంలో కేసీఆర్ పాలనలో ఈ కాలేజీ ఎలా ఉండేదో కొన్ని వీడియోలు పెట్టాను చూడండి. రిజర్వేషన్‌లో ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ/మంత్రులు అయిన మిత్రులారా, మీ చేతకానితనాన్ని ఎలా వర్ణించాలో మాటలు రావడం లేదు. దీనికీ మళ్లీ తెలంగాణ సీఎంవో నుంచి ఏమైనా స్క్రిప్ట్ రావాల్నా భయ్యాలు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యంగ్యంగా ప్రశ్నించారు.

రజనీకాంత్‌ను కలిసిన ప్రపంచ చెస్ చాంపియన్ గణేశ్

హైదరాబాద్, డిసెంబర్ 26: స్టార్ నటుడు రజనీకాంత్ ను భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ చాంపియన్ డి గుకేశ్ కలిశారు. రజనీ ఆహ్వానం మేరకు తల్లిదండ్రులతో కలిసి ఆయన ఇంటికి వెళ్లిన గుకేశ్ తలైవాను కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను గ్రాండ్ మాస్టర్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. విలువైన సమయాన్ని తనకోసం వెచ్చించిన రజనీకాంత్‌కు గుకేశ్ ధన్యవాదాలు తెలిపారు.

మందా జగన్నాథంను పరామర్శించిన హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 26:నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు హరీశ్‌రావు. అనంతరం జగన్నాథం ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి హరీశ్‌రావు తెలుసుకున్నారు.

మందా జగన్నాథంను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు.

బీసీ కులగణనపై బీజేపీ వైఖరి చెప్పాలి.. ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్, డిసెంబర్ 26: బీసీ కులగణనపై తమ వైఖరి ఏంటో బీజేపీ పార్టీ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

జీవన పోరాటం సాగిస్తున్న ఎర్ర జెండాకు మరణం లేదు

-కాన్తేస్తేడ్ ఎంఎల్ఏ ఆరేపల్లి కమలాకర్

-ఘనంగా భారత విప్లవ సారథి సి.పి.ఐ . 100 సంవత్సరాల ఉత్సవాలు

హైదరాబాద్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత విప్లవ సారథి త్యాగాలకు ఉద్యమ పోరాటాలకు పురుడు పోసిన మాతృ సంస్థ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ జెండాను ఆవిష్కరించారు సిపిఐ జిల్లా కార్యదర్శి డీ జీ సాయిల్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగాకాన్టెస్టేడ్ ఎంఎల్ఏ ఆరేపల్లి కమలాకర్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద పూడు పోసుకొని వంద సంవత్సరాల జీవన పోరాటం సాగిస్తున్న ఈ ఎర్ర జెండాకు మరణం లేదని రాజకీయ రంగంలో అనేక పార్టీలు పుట్టాయి ఇందులో కొన్ని వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడం కోసం లేదా స్థానికంగా ఏర్పడిన బేదాభిప్రాయాలు పదవికాంక్ష స్థానిక అవసరాల కోసం రీత్యా పుట్టుకొచ్చాయి కానీ ప్రజల కోసం మాత్రమే పుట్టిన పార్టీ సిపిఐ భారత రాజకీయ చిత్రపటం పై అనేక పార్టీలు పుట్టాయి కొన్ని పార్టీలు చరిత్ర లేకుండా పోగా భవిష్యత్తు సామాజిక పురోగమన లక్షణాలు లేకుండా వ్యక్తుల ఆశాల కోసం పని చేశాయన్నారు. అయితే ఎంత త్వరగా ఎదిగామో అంతే త్వరగా ఆ పార్టీల మనుగడ ముగిసిపోయిందని కానీ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలకు భారతదేశంలో పీడిత తాడిత,బడుగు బలహీన , శ్రమజీవుల రైతు విద్యార్థి యువజన సమస్యలపై నిరంతరం పోరాడితేనే ఉందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి డిక్లరేషన్ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. బీసీలంటే బీజేపీకి లెక్కలేదా అని అడిగారు.

గురువారం నాడు కుమ్మరి సంఘం నేతలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తన నివాసంలో కలిశారు. బీసీలు, ముఖ్యంగా కులవృత్తుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేశారు. కేసీఆర్ కులవృత్తులకు అన్ని విధాలా మద్దతిచ్చారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులవృత్తులను కుదేలు చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం విన్మరిన్తున్నా. బీజేపీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు అవ్వడం బీజేపీ పార్టీకి ఇష్టం లేదా అని ప్రశ్నించారు.

బీసీ కులగణన విషయంలో ప్రభుత్వం తాత్సారం చేయడం సరికాదని సూచించారు. దేశవ్యాఎ్తంగా కులగణనకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టం తీసుకొస్తే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరుగుతుందని, కానీ కేంద్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడం అంటే బీసీలపై ప్రేమ లేనట్లే మనం అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్ల శివ శంకర్, తెలంగాణ రాష్ట్ర శాలివాన సంఘ నాయకులు దుగుంట్ల నరేష్, నిమ్మలూరి శ్రీనివాస్, రేపాక రాంబాబు, రావులకోల్ ఎన్, తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు హకీంకారి సురేందర్, జికే జహంగీర్, జికే పరమేశ్వర్, ఏ వెంకటేశ్వర్, జికే అఖిల బాయి పాల్గొన్నారు.

శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు షురూ..!

అమరావతి, డిసెంబర్ 26: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ జరుగుతాయి. 11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల కోసం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవ ఏర్పాట్లలో భాగంగా భక్తులు సేద తీరడానికి పలు చోట్ల చలువ పందిళ్లు వేస్తున్నారు. సంప్రదాయ బద్ధంగా పూజాధికాలు జరిపి గురువారం ఈ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం నర్సింహారెడ్డి, పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఆలయ మాడ వీధులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ఉద్యానవనాలు, దేవస్థాన సత్ర ప్రాంగణాలు, ఆరు బయలు ప్రదేశాలు మొదలైన చోట్ల ఈ చలువ పందిళ్లు వేస్తున్నారు.ఈ సందర్భంగా ఈఓ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వీలైనన్ని ఎక్కువ ప్రదేశాల్లో చలువ పందిళ్లు వేయాలని సూచించారు. అన్ని చోట్ల కూడా తగినంత విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మంచినీటి వసతి కూడా ఉండాలని చెప్పారు.

శ్రీశైలం దేవస్థానంలో నిధులు గోల్ మాల్

అమరావతి, డిసెంబర్ 26:నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వము రు 63 కోట్ల నిధులతో వలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిధులు విడుదల చేసింది. ఆ నిధులలో గోల్మాల్ జరిగిందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆధ్వర్యంలో బుధవారం నుంచి ప్రారంభించిన సోదాలు నేడు కూడా కొనసాగాయి. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి చౌడేశ్వరి, డి ఈ, చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ దాడులు కొనసాగాయి..విజిలెన్స్ అధికారుల దాడుల్లో అవినీతి అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దేవస్థానం పరిధిలో ఉన్న గణేష్ సదన్, నక్షత్రవనం సరిహద్దు గోడ ప్రాంతాల్లో జరిగిన నిర్మాణాల్లో అవుకతోకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయన్నారు.

శ్రీశైలం అభివృద్ధికి ఇచ్చిన నిధులలో హాలో అవినీతి జరిగిందని ఆరోపణల మేరకు ఈ దాడులు జరగటం విశేషం. గత వైసిపి ప్రభుత్వం లోనే ఆనాటి మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి ఆనాటి దేవదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ ల మధ్య స్టేజ్ పైననే పనుల విషయంలో ఘర్షణ జరిగిన వాతావరణాన్ని సోషల్ మీడియాలో చూసాం.

ఆనాటి నుంచి శ్రీశైలమ అభివృద్ధి అవుకతోకలు జరిగాయన్న ఆరోపణలు వినిపించాయి. ప్రస్తుత నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సైతం శ్రీశైలం దేవస్థానంలో అవినీతి అక్రమాలు జరిగాయని,: దుకాణాలలో వైసిపి అభ్యర్థులే దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించిన సంఘటనలు ఉన్నాయి.

రూ.1700 కోట్లు.. 'బాహుబలి 2' రికార్డుకి దగ్గరైన 'పుష్ప 2 ది రూల్'

హైదరాబాద్, డిసెంబర్ 26:ఐకాన్ స్టార్ అల్లు అర్జున నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. కేవలం బాలీవుడ్‌లోనే రూ.700 కోట్లకు పైగా రాబట్టిన ఈ చిత్రం హిందీలో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం మరో రికార్డును సమోదు చేసింది. ఈ చిత్రం కేవలం 21 రోజుల్లోనే రూ.1705 కోట్ల వసుళ్లను రాబట్టి రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఇదే క్రేజ్ మరికొన్ని రోజులు ఉంటే ప్రభాస్ బాహుబలి 2 మీద ఉన్న అత్యధిక కలెక్షన్ల రికార్డును కూడా ఈ సినిమా చెరిపివేయనున్నట్లు తెలుస్తుంది. బాహుబలి 2 చిత్రం రూ.1800 కోట్ల వసూళ్లను సాధించి రెండో స్థానంలో ఉంది. దీనికంటే ముందు రూ.2300 కోట్లతో దంగల్ ఉంది. అయితే పుష్ప బాహుబలి 2 ని బీట్ చేయాలి అంటే పుష్ప 2 ఇంకో రూ.100 కోట్ల కలెక్షన్స్ రాబట్టాలి. ఇప్పటికే ఈ సినిమా ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడంతో మూవీ కలెక్షన్లపై భారీ ఎఫెక్ట్ పడింది. దీంతో ఈ రికార్డును కొడుతుందా లేదా అనేది చూడాలి.

పట్నం నరేందర్ రెడ్డికి ఐజీ వార్నింగ్

హైదరాబాద్, డిసెంబర్ 26:వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేయమని కోర్టును కోరుతామని ఐజీ సత్యనారాయణ అన్నారు. షరతులతో కూడిన బెయిల్‌పై ఉన్న ఆయన ప్రెస్ మీట్ పెట్టడంపై ఐజీ అభ్యంతరం వ్యక్తం చేశారు. కండిషన్ బెయిల్‌పై బయట ఉండి, ప్రెస్ మీట్ పెట్టడం నిబంధనలు ఉల్లంఘించడమే అన్నారు.

ఈ క్రమంలో ఆయన బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరుతామన్నారు. కేసు విచారణ కొనసాగుతోందని, ఇలాంటి సమయంలో ఆయన వ్యాఖ్యలు విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయన్నారు. లగచర్ల ఘటన జరిగిన రోజున 230 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశామని, కాబట్టి ఇందులో పోలీసుల వైఫల్యం ఉందని చెప్పడం సరికాదన్నారు. కలెక్టర్ మీద దాడి చేసిన దుకే నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.పోలీసులు కొట్టినట్లుగా వచ్చిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

పట్నం నరేందర్ రెడ్డిని ఫార్మా భూసేకరణకు సంబంధించిన అంశంలో అరెస్ట్ చేయలేదని, కలెక్టర్ మీద దాడి కేసులో అరెస్ట్ చేశామన్నారు. అనుమానితులను తాము మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ ఘటనతో సంబంధం లేని వారిని తాము వదిలేశామన్నారు.పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్‌లో అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు.ఏ ప్రభుత్వం కూడా రైతుకు బేడీలు వేయమని చెప్పదని, నిందితుడు సురేశ్ వాయిస్ రికార్డ్ తమ వద్ద ఉందన్నారు. దాడి ఘటనను ప్లాన్ చేసింది అతనే అన్నారు. సమయం వచ్చినప్పుడు బయటపెడతామని వెల్లడించారు. పట్నం నరేందర్ రెడ్డి తన ఫోన్ పాస్‌వర్డ్‌ను చెప్పడం లేదన్నారు. నరేందర్ రెడ్డి, సురేశ్ ఈ కేసులో విచారణకు సహకరించడం లేదన్నారు.

దేశంలో నేడున్న కాంగ్రెస్ పార్టీ అసలైనది కాదు

- ప్రస్తుతం ఉన్న గాంధీలు బూటకపు గాంధీలు

- వారు మహాత్మా గాంధీ పేరిట రాజకీయాలు చేస్తున్నారు

- జెడి(ఎస్) నాయకుడు, కేంద్ర మంత్రి హెచ్‌డి. కుమారస్వామి

బెంగళూర్ డిసెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్)శ్రీ;దేశంలో నేడున్న కాంగ్రెస్ పార్టీ అసలైనది కాదని, ప్రస్తుతం ఉన్న గాంధీలు బూటకపు గాంధీలని, వారు మహాత్మా గాంధీ పేరిట రాజకీయాలు చేస్తున్నారని జెడి(ఎస్) నాయకుడు, కేంద్ర మంత్రి హెచ్‌డి. కుమారస్వామి గురువారం విమర్శించారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీని కొనసాగించొద్దని నాడే అన్నారని, ఆ పార్టీ 'అలీబాబా 40 దొంగలు' వంటిదని, కర్నాటకలోని కాంగ్రెస్ పార్టీని లక్ష్యం చేసుకుని ఆయన విమర్శలు గుప్పించారు. 'గాంధీ శత వార్షికోత్సవం పేరిట కాంగ్రెస్ నాయకులు బెలగావి (బెల్గాం)లో పోగయ్యారు. 1924లో ఇక్కడ నిర్వహించిన సమావేశానికి మహాత్మా గాంధీ అధ్యక్షత వహించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సమావేశానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది.గాంధీ పేరిట బూటకపు గాంధీలు రాజకీయాలు చేస్తున్నారు. నేను ఎక్కడ కూడా మహాత్మా గాంధీ కటౌట్ చూడలేదు. ఇప్పటి గాంధీల కటౌట్లే నాకు ఎక్కడ చూసినా కనిపించాయి' అని కుమార స్వామి విలేకరులతో అన్నారు. గాంధీ పేరిట నిర్వహించే కార్యక్రమానికి తాను వ్యతిరేకిని కానని కూడా ఆయన కితాబుని చ్చుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ చాలానే చేశారు అన్నారు. కానీ నేటి గాంధీ లేమి చేశారని కూడా ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కాలంగా వారు, వారి కాంగ్రెస్ పార్టీ చేసి

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా

– ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
–ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ

అఖిల్ మహాజన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తుల, వాహనాలు వేములవాడకి వస్తుంటాయని,వాటిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకారణకు చర్యలు తీసుకోవా లని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

స్టేషన్ పరిధిలోని నాంపల్లి, నందికమాన్, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలపై నా దృష్టికి రావడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు,పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్లు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని, ప్రస్తుతం ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు.

పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.

ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

సినీ పరిశ్రమ వృద్ధికి ఐక్యంగా ఉన్నాం.. ఎక్స్‌లో గీతాఆర్ట్స్ సందేశం

హైదరాబాద్, డిసెంబర్ 26:తెలుగు చిత్రసీమ కు సంబంధించిన పలు అంశాలు చర్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డితో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమయ్యారని తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి సాధించడంలో భాగంగా సినిమా పరిశ్రమకు కూడా ప్రజాప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో తెలుగు చిత్ర పరిశ్రమ ఖ్యాతిని ప్రపంచ వేదికపై ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సినీ ఇండస్ట్రీకి మద్దతు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రముఖ అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్న సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.

ఒక పరిశ్రమగా ప్రభుత్వ ప్రగతిశీల కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, కీలకమైన సామాజిక సమస్యలపై అవగాహన పెంచడం.. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించడంలో అంకితభావంతో మేమంతా ఐక్యంగా ఉన్నాం. సమాజ అభివృద్ధికి, మా సినీ పరిశ్రమ నిరంతర వృద్ధికి గణనీయమైన సహకారం అందించాలని మేమంతా లక్ష్యంగా పెట్టుకున్నామని గీతా ఆర్ట్స్ ఓ సందేశాన్ని పోస్ట్ చేసింది.

"డ్రింకర్ సాయి" సినిమా

–పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణం అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో డ్రింకర్ సాయి చిత్రం పోస్టర్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సందేశాత్మక కథానేశం తో కూడిన చిత్రాన్ని నిర్మించిన బసవ రాజు శ్రీనివాస్ గారికి,లహరిధర్ కి, మరియు చిత్ర బృందానికి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో శివాని కాలేజ్ సతీష్,న్యాయవాది సాయిరాం, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్, బ్రాహ్మణ సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు పామ రాజు విజయ్ కుమార్ , ఎర్రం శెట్టి మునిందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు ..

పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయూతనిస్తా

–ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ లో

ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా స్థానిక కరీంనగర్ లోని వివిధ విద్యాసంస్థల్లో నిర్వహించి నటువంటి పలు ముఖాముఖి కార్యక్రమాలలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయూతనిస్తానని పేర్కొన్నారు.

వారి అభ్యున్నతే నా ప్రధాన ధ్యేయమని అన్నారు. పట్టభద్రుల అభివృద్ధికై అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, వారి కావలసిన వనరులు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి పథాన పయనించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రవేట్ వేదుక మందిరంలో పట్టభద్రులతో ముఖాముఖి నిర్వహించి వారిని ఉద్దేశించి మాట్లాడారు.

సమాజంలో పట్టభద్రులను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని, నిరుద్యోగ నిర్మూలనకై ప్రత్యేకఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తానని, తద్వారా వారికి జీవనోపాధి కల్పించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని వారు చెప్పారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఆరోగ్య భీమా వర్తించేందుకు కృషి చేస్తానని, వారికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉద్యోగులకు వర్తిస్తున్న వివిధ పథకాలను వారికి కూడా అమలుపరిచేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశాలలో పలువురు ఉపాధ్యాయులు, పట్టభద్రులందరూ నరేందర్ రెడ్డి మద్దతు మద్దతు ఇస్తామని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రకటించారు.

విశ్వబ్రాహ్మణుల పాత్ర కీలకం

–సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 26: (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీవై నగర్ ఏరియాలో విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ సంఘ భవనంలో గురువారం నూతన సంవత్సర కా?యలెండర్–2025ను ఆవిష్కరించారు. తెలంగాణ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డలు ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతా చారిని గుర్తు చేసుకొని నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రేవోజు ప్రవీణ్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన కాలం నుంచి, ఆధునిక కాలం వరకు దేశ అభివృద్ధిలో విశ్వబ్రాహ్మణుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణులు ప్రతీ కులానికి బాటలు వేసి ఎనలేని కృషి చేశారన్నారు.

సంఘం అధ్యక్షుడు రేవోజు ప్రవీణ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంఘం బలోపేతంతో పాటు అభివృద్ధికి పాటుపడుతానన్నారు. సంఘ సభ్యులు ఐకమత్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు శ్రీనివాస్, రేడ్యానాయక్, గోకులకొండ శ్రీధర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 28న మాదాపూర్‌లో మెగా జాబ్ మేళా

హైదరాబాద్, డిసెంబర్ 26:మాదాపూర్‌లోని శ్రీ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో డిసెంబర్ 28వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని జాబ్ మేళా నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఇంజినీర్ వెల్లడించారు. ఫార్మా, హెల్త్, ఐటీ, ఎడ్యుకేషన్, బ్యాంక్స్‌తో పాటు ఇతర రంగాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాకు హాజరు కావొచ్చు. కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌ను కూడా అందిస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి పాసై ఉండాలి. ఇంటర్వ్యూల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. తదితర వివరాల కోసం 8374315052 నంబర్‌ను సంప్రదించొచ్చు.

ఎనిమిదో తేదిన ఎపికి ప్రధాని మోదీ..

–కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత తొలి టూర్
–ఏకంగా రూ.85 వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్ లకు శంకుస్థాపన
–విశాఖ రైల్వే జోన్ భవన నిర్మాణానికి భూమి పూజ
–పూడిమడకలో ఎన్టీపీసీకి ఏర్పాటునకు అంకురార్పణ
–నక్కపల్లిలో స్టీట్ ప్లాంట్ కు శంకుస్థాపన
–మోదీతో పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

అమరావతి, డిసెంబర్ 26: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన లేదు. తాజాగా దానికి ముహూర్తం ఫిక్స్ అయింది. నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన ఖరారైంది. వచ్చే ఏడాది అంటే 2025 జనవరి 8న ఏపీకి రానున్నారు.

రూ.85 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

ఉత్తరాంధ్రలో పర్యటించనున్న మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పర్యటనలో రూ.85 వేల కోట్ల విలువైన పనులకు భూమి పూజ చేయనున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో సహా అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీకి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో సహా మరెన్నో తదితర నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.

ఈ ప్రాజెక్టుల ఎంతో మంది ఉపాధి అవకాశాలు పొందనున్నారు. దీని ద్వారా దాదాపు 25 వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 40 వేల మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి మోదీ రాష్ట్రానికి రానుండటంతో మంత్రి నారా లోకేష్ సహా ఎంపీ సీఎం రమేశ్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

జనవరి 8న జరగబోయే ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు. ఇదిలా ఉంటే వాస్తవానికి ప్రధాని మోదీ నవంబర్ లోనే రాష్ట్ర పర్యటనకు వచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. దాని కోసం నవంబర్‌లో షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది.కానీ అప్పుడు తుపాను రావడం తో ఆయన పర్యటన రద్దయింది. ఆ తర్వాత నవంబర్ 29కి వాయిదా పడింది. అప్పటికీ తుపాను ప్రభావం ఉండటంతో రెండోసారి కూడా వాయి దా పడింది. ఇప్పుడు మళ్లీ జనవరి 8న ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది.

డీఎంకేను గద్దె దింపే వరకూ చెప్పులు వాడను.. బీజేపీ తమిళనాడు నేత అన్నామలై..!

హైదరాబాద్, డిసెంబర్ 26: బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు కే అన్నామలై సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నుంచి రాష్ట్రంలోని డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పాద రక్షలు వాడబోనని శపథం చేశారు.

అన్నామలై ప్రభుత్వ యూనివర్సిటీలో లైంగిక దాడి కేసులో ప్రభుత్వ వైఖరికి రిరసనగా ప్రతి శుక్రవారం తన ఇంటి ముందు ఆరు కొరడా దెబ్బలు తింటానని గురువారం మీడియాకు చెప్పారు. ఈ కేసులో బాధితురాలి పేరు, ఫోన్ నంబర్, వ్యక్తిగత వివరాలు వెల్లడించడం పట్ల మండి పడ్డారు.

'ఎఫ్ఐఆర్ పబ్లిక్ డొమైన్ ఎలా అయింది.. ఎఫ్ఐఆర్ లీక్ చేయడం ద్వారా బాధితురాలి గుర్తింపును బహిర్గతం చేశారు. ఇది బాధితురాలి పట్ల ప్రభుత్వం, పోలీసుల వైఖరిని తెలియజేస్తున్నది.

ఎఫ్ఐఆర్ లీక్ చేసినందుకు పోలీసులు, డీఎంకే సిగ్గు పడాలి. నిర్భయ నిధి ఎక్కడ. అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎందుకు సీసీటీవీ కెమెరా లేదు' అని అన్నామలై ఫిర్యాదు చేస్తా' అని తెలిపారు. మండి పడ్డారు.రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎస్ రేగుపతిపై అన్నామలై ధ్వజమెత్తారు.

మూడు నెలలుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, లండన్ నుంచి అన్నామలై రాకతోనే రాష్ట్రంలో గందరగోళం నెలకొందని రాష్ట్ర మంత్రి రేగుపతి వ్యాఖ్యానించారు. ఇటువంటి మకిలి రాజకీయాలకు చరమ గీతం పాడతామన్నారు.

వచ్చే 48 రోజుల పాటు ఉపవాస దీక్ష చేపడతామని అన్నామలై వెల్లడించారు. ఫిబ్రవరి రెండో వారం నుంచి ఆరు అరుపడా యి వీడు (మురుగన్) ను దర్శించుకు ంటా. రాష్ట్రంలో పరిస్థితిపై మురుగన్‌కు ఫిర్యాదు చేస్తా' అని తెలిపారు.

హైకోర్టు నిర్ణయంతో నిరాశ చెందొద్దు..
గ్రూప్–1 అభ్యర్థులకు ఏనుగుల రాకేశ్ రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 26: గ్రూప్–1 పరీక్షపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. హైకోర్టు నిర్ణయంపై బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పందించారు. హైకోర్టు నిర్ణయంతో నిరాశ చెందొద్దని గ్రూప్–1 అభ్యర్థులకు విజ్ఞప్తి చేస్తున్నానని రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను కొట్టేయడం చాలా దురదృష్టకరం అని చెప్పారు. జీవో 29కు వ్యతిరేకంగా గ్రూప్–1 అభ్యర్థులు కొట్లాడడం సమర్థనీయమని అన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు పాటుపడాలి.. అది ప్రభుత్వం బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం సాధించడానికి అదొక్కటే ప్రధాన సాధనం అని చెప్పారు. హైకోర్టు నిర్ణయంతో ఇది ఇక్కడే ఆగిపోతోందని నేను అనుకోను. గ్రూప్–1 అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మీ కోసం పోరాడుతూనే ఉంటామని ఏనుగుల రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు.

డ్యూరో ప్లై చెదపురుగు, బోరర్ ముట్టడికి వ్యతిరేకంగా జీవితకాల హామీ

హైదరాబాద్, డిసెంబర్ 26: డ్యూరోప్లై, భారతదేశంలోని ప్రముఖ అత్యధిక అనుభవం కలిగిన ప్లైవుడ్ తయారీదారు, ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు మరియు బ్లాక్‌బోర్డ్‌లతో సహా దాని కలప ఉత్పత్తుల శ్రేణిలో చెదపురుగు బోర్ ముట్టడికి వ్యతిరేకంగా జీవితకాల గ్యారెంటీని అందిస్తుంది. 2016లో ప్రవేశపెట్టబడిన ఈ పరిశ్రమ–మొదటి చొరవ, కస్టమర్–ప్రధానంగా ఉత్పత్తి ఆవిష్కరణ తరతరాలుగా కొనసాగే ఉత్పాదక ఉత్పత్తుల పట్ల డ్యూరోప్లై యొక్క నిబద్ధతను చెబుతుంది.ఈ హామీ మన్నిక విశ్వసనీయత అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా దీర్ఘకాల, అత్యుత్తమ–నాణ్యత ఉత్పత్తులను అందించడంలో డ్యూరోప్లీ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా గృహ యజమానులు, ఆర్కిటెక్ట్‌లు ఇంటీరియర్ డిజైనర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించడం ద్వారా, డ్యూరోప్లై విశ్వసనీయంగా ఉండేలా తన నిబద్ధతను కొనసా గిస్తుందని ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలేష్ చిట్లాంగియా, సంస్థ ఎండి సిఇఒ, అన్నారు, "డ్యూరోప్లైలో, నాణ్యత పట్ల రాజీ పడకుండా మేము ఎల్లప్పుడూవినియోగదారుల ప్రాధాన్యంగా ఉత్పత్తుల ఆవిష్కరిస్తామని అన్నారు. పరిశ్రమలో చెదపురుగు లు బోర్ల రహిత ప్లైవుడ్ ఉత్పత్తులపై జీవితకాల హామీని అందించిన మొదటి సంస్థ కావడం ద్వారా, మేము పరిశ్రమలో మన్నిక కోసం కొత్త మైలురాయిని చేరుకోవటమే కాకుండా మా వినియోగదారులకు హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు . డ్యూరోప్లై కోర్ ట్రీట్‌మెంట్ టెక్నాలజీతో కూడిన గ్లూ లైన్ ట్రీట్‌మెంట్‌తో సహా అధునాతన తయారీ పద్ధతుల ద్వారా చెదపురుగులు బోర్ల నుండి రక్షణను నిర్ధారిస్తుంది. ప్రత్యేకంగా రూపొందించిన రసాయనాలతో కూడిన కోర్ ట్రీట్‌మెంట్ ఉపరితలాలపై, ప్లైవుడ్ ఉత్పత్తి యొక్క ప్రతి పొర లోపల కూడా వర్తించబడుతుంది, ఇది చెక్క–బోర్ పురుగులు చొచ్చుకుపోకుండా నిరోధించే రక్షిత అవరోధాన్ని సృష్టిస్తుంది. వివిధ పొరలలో కీటక ముట్టడికి నిరోధకంగా ఉండే అధిక–పనితీరు గల అధెసివ్‌ల అప్లికేషన్‌ను కలిగి ఉండే గ్లూ లైన్ ట్రీట్‌మెంట్ ద్వారా ఈ ప్రధాన రక్షణ మరింత బలోపేతం చేయబడింది. అంతేకాకుండా, డ్యూరోప్లై ఉత్పత్తులు 5 హీట్ ట్రీట్‌మెంట్ ప్రక్రియ ద్వారా తయారుచేయబడతాయి, ఇది కీటకాలను తిప్పికొట్టే రసాయనాలు చెక్క ఉత్పత్తులలో లోతుగా పాతుకుపోయినట్లు నిర్ధారిస్తుంది. మొత్తంగా, ఈ వినూత్న చికిత్సలు డ్యూరోప్లై యొక్క ప్రీమియం ప్లైవుడ్ ఉత్పత్తులు కీటకాల నష్టానికి నిరోధకతను కలిగి ఉండేలా చేస్తాయని అఖిలేష్ చిట్లాంగియా తాము విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

సృజనాత్మకతకు కళలు ఆధారం

హైదరాబాద్, డిసెంబర్ 26:కళలు సృజనాత్మకతకు ఆధారమని నవ తెలంగాణ ఎడిటర్, తెలంగాణ సాహితి ఫౌండర్ కే ఆనందాచారి తెలిపారు. బుధవారం హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో శ్రీ మయూరి నృత్యాలయ ఆధ్వర్యంలో 'నాట్య మాలా తోరణం – సంగీత నృత్యోత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు మనల్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయన్నారు. మానవత్వంతో ఎదగాలంటే కళల్లో ప్రావీణ్యం ఉండాలన్నారు. విద్యలో నైపుణ్యానికి సృజనాత్మకత అవసరం అన్నారు.

ఈ సందర్భంగా టుడే ఫ్రీడం ఎడిటర్ మహ్మద్ ఆజంఖాన్ మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యం కేవలం కళాత్మక ప్రక్రియ మాత్రమే కాదని, ఇది మన మూలాలు, విలువలు, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. భరతనాట్యం, కథక్, ఒడిస్సీ, కూచిపూడి వంటి కళా రూపాలు ఆధ్యాత్మికత వారసత్వ సంపదగా చెప్పవచ్చన్నారు.

పిల్లలు శాస్త్రీయ నృత్యం చేస్తుంటే సృజనాత్మకత కనిపించిందన్నారు. ఒక అడుగు తర్వాత మరో అడుగు అనేది ఒక క్రమపద్ధతిలో వేయడం ఎంతో ముచ్చటేస్తుందన్నారు. దీనికి ఎంతో శ్రద్ధ పెడితే తప్ప అది సాధ్యం కాదన్నారు. అభినయం, ఆ ముఖాలలో ముఖ కవళికలు ఎంతో అందంగా ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ దిశ ఎడిటర్ మెరుగు చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఒకట్రెండు కళలు నేర్పించాలన్నారు. ఇది వాళ్లలో సృజనాత్మకతను వెలికి తీయడానికి అవకాశం ఇస్తుందన్నారు. అప్పుడు విద్యలో కూడా మంచిగా రాణిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆర్ఎస్ఎస్ రామ్ కుమార్, నాట్య రత్న రాజనాల శ్రీదేవి, నాట్య కిన్నెర నందిత రాజనాల, గంధి గ్లోబల్ ఫ్యామిలీ ప్రెసిడెంట్ మెరుగు సునీత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.